తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
23 జనవరి 2025
సంపుటి : 212
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## ఇంకెన్నాళ్లు ఇలా దరఖాస్తుల జాతర

- ఎన్నిసార్లు ప్రజలు దరఖాస్తు చేసుకోవాలి
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు


సిద్దిపేట,
దరఖాస్తుల పేరుతో ప్రజల ఉసురు ఎందుకు పోసుకుంటున్నారు? ప్రజల డబ్బులు ఎందుకు వృధా చేస్తున్నారని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు ప్రశ్నించారు. ప్రజలు ఎన్నిసార్లు ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టాలి? దరఖాస్తు పెట్టిన -మిగతా 2 లో

- ప్రపంచస్థాయి ప్రమాణాలతో హైదరాబాద్ అభివృద్ధి
- ఫ్యూచర్ సిటీలో అత్యుత్తమ మొబిలిటీ వ్యవస్థ
- జీహెచ్ఎంసీ పరిధిలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు ఏర్పాటు
- తీరప్రాంతం లేని లోటును పూడ్చేందుకు డ్రై పోర్టు
- దావోస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పెట్టుబడులను ఆహ్వానించిన రేవంత్



# రవాణా రంగంలో పెట్టుబడుల వేట

దావోస్,తరంగాలు
రవాణారంగంలో పెట్టుబడులకు ముందుకు రావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక ఫోరం, సీఐఐ, హీరో మోటార్ కార్ప్ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం పాల్గొన్నారు. ప్రపంచ స్థాయి అత్యున్నత ప్రమాణాలతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. శరవేగంగా -మిగతా 2 లో




## నేటితో బేటీ బచావో, బేటీ పడావోకు పదేళ్లు

- ట్విటర్ వేదికగా భావోద్వేగానికి లోనైన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,తరంగాలు
ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించిన 'బేటీ బచావో, బేటీ పఢావో' కార్యక్రమం నేటితో పదేళ్లు పూర్తి చేసుకుంది. ఈ విషయాన్ని గుర్తు చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం సోషల్ మీడియా వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. 'నేటితో బేటీ బచావో, బేటీ పఢావో ఉద్యమానికి పదేళ్లు పూర్తవుతాయి. గత దశాబ్ద కాలంలో -మిగతా 2 లో



## కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తులు

- కొన్ని చిత్రాలను విడుదల చేసిన నాసా

లక్నో,
ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. 45 రోజులపాటు సాగే ఈ మహాకుంభ మేళాలో భాగంగా త్రివేణీ సంగమంలో స్నానాలు చేసేందుకు ప్రపంచం నలుమూలల నుంచి అంచనాలకు మించి తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో భక్తుల కోసం యూపీ సర్కార్ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. భక్తుల కోసం ప్రత్యేక టెంట్లు వంటి నిర్మాణాలు చేపట్టింది. దీంతో మహాకుంభ్ మొత్తం ఓ -మిగతా 2 లో

# సోయిలేని కాంగ్రెస్ పాలన



- రాష్ట్రంలో ప్రజాప్రతినిధులకే రక్షణ లేదు
- కాంగ్రెస్ గూండాలు హద్దులు దాటుతున్నారు
- దాడి చేసిన వారిపై కాకుండా బాధితులపై కేసులా
- ఎక్స్ వేదికగా కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్,తరంగాలు
రాష్ట్రంలో ప్రజాప్రతినిధులకు కూడా రక్షణ లేకుండాపోతుందని, కాంగ్రెస్ గూండాలు హద్దులు దాటుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో దివ్యాంగుడైన ఒక మాజీ ఎమ్మెల్యేకే రక్షణ లేదని.. కోమటిరెడ్డి వెంకటరెడ్డి దుండగులు దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా విమర్శలు చేశారు. బీఆర్ఎస్‌కు భయపడి నల్గొండ రైతు మహాధర్నాకు అనుమతి ఇవ్వలేదని.. ఫ్లెక్సీలు చింపి, ఏకంగా ఓ ప్రభుత్వ -మిగతా 2 లో



## అర్హులందరికీ రేషన్ కార్డు ఇందిరమ్మ ఇల్లు

- దరఖాస్తు చేసుకుంటే మంజూరు ఇస్తాం
- విపక్షాల రెచ్చగొట్టే ప్రయత్నాలను నమ్మొద్దు
- కరీంనగర్ జిల్లాలో మంత్రుల హామీ

కరీంనగర్,
అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తామని, ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు. పేదలందరికీ కార్డులు -మిగతా 2 లో




## బీజేపీని ఇరుకున పెట్టేందుకు ప్లాన్

- ఏడు పాయింట్లతో ఆప్ మేనిఫెస్టో

న్యూఢిల్లీ,
ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆయా పార్టీలు ఓటర్లను ఆకట్టుకునే పనిలో పడుతున్నాయి. ఈసారి అధికార ఆప్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య గట్టి పోటీ నెలకొంటోంది. పేద, మధ్య తరగతి ప్రజలను తమ వైపునకు తిప్పుకునేలా ఆయా రాజకీయ పార్టీలు ఎన్నికల -మిగతా 2 లో

## తెలంగాణలో కొనసాగుతున్న పెట్టుబడుల వేట

- రూ.10 వేల కోట్ల పెట్టుబడులకు కంట్రోల్ ఎస్ సంస్థ ప్రతినిధులు సంతకాలు
- ప్రాజెక్ట్ దాదాపు 3,600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని అంచనా
- తెలంగాణ వృద్ధిలో ఈ డేటా సెంటర్ మరో మైలురాయి : ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్, తరంగాలు
తెలంగాణ ప్రభుత్వం దావోస్‌లో పెట్టుబడుల వేట కొనసాగిస్తోంది. ఇదివరకే యూనిలీవర్, హెచ్‌సీఎల్ లాంటి దిగ్గజ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంది. తాజాగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు కంట్రోల్ ఎస్ ముందుకొచ్చింది. ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా రూ.10 వేల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూపై -మిగతా 2 లో



# రవాణా రంగంలో పెట్టుబడుల వేట

(మొదటి తరువాయి)

అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌ను ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన, పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి రావాలన్నారు. రాష్ట్రంలోని నాలుగు కోట్ల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు సహకరించాలని పారిశ్రామికవేత్తలను సీఎం ఆహ్వానించారు. రాష్ట్ర ప్రజలు తక్కువ ఖర్చుతో.. వేగంగా ప్రయాణించాలనేది ప్రభుత్వ ఆకాంక్ష అని వివరించిన సీఎం.. అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం సమకూరుస్తుందని భరోసా ఇచ్చారు. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో ప్రపంచంలోనే అత్యుత్తమ మొబిలిటీ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు సీఎం వెల్లడించారు. విద్యుత్ వాహనాలపై రోడ్ టాక్స్, రిజిస్ట్రేషన్ ఛార్జీలు రద్దు చేసినట్లు వివరించారు. దేశంలో అత్యధిక ఈవీ వాహనాల విక్రయాలు తెలంగాణలోనే జరుగుతున్నాయన్నారు. మొబిలిటీతో పాటు.. పర్యావరణ అనుకూల వ్యవస్థలు అవసరమని, అందుకే జీహెచ్ఎంసీ పరిధిలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. తెలంగాణలో డ్రైపోర్టును నిర్మించి వేర్‌హౌజ్ హబ్‌గా తీర్చిదిద్దు తున్నామన్నారు. రాష్ట్రానికి తీరప్రాంతం లేని లోటును పూడ్చేందుకు డ్రై పోర్టుకు సమీపంగా ఉండే ఏపీలోని మచిలీపట్నం పోర్టుకు ప్రత్యేకంగా రోడ్డు, రైలు మార్గాలతో అనుసంధానం చేయనున్నట్లు సీఎం వెల్లడించారు. నగరాల అభివృద్ధికి, భవిష్యత్తుకు అర్బన్ మొబిలిటీ పునాది వంటిదన్నారు. తక్కువ ఖర్చు, వేగంగా చేరుకునే రవాణా సదుపాయాలున్న నగరాలే ఎక్కువ కాలం మనగలుగుతాయని సీఎం అన్నారు. కోటీ 20 లక్షలకు పైగా జనాభా ఉన్న హైదరాబాద్ లో దాదాపు 100 కిలోమీటర్లకు పైగా కొత్తగా మెట్రో లైన్లను నిర్మిస్తున్నట్లు వివరించారు. ప్రపంచ స్థాయి అత్యున్నత ప్రమాణాలతో హైదరాబాద్ ను అభివృద్ధి చేయాలనే తెలంగాణ ప్రభుత్వ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ ను ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన, పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి రావాలని అన్నారు. తెలంగాణలో నాలుగు కోట్ల మంది ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు సహకరించాలని అందరినీ ఆహ్వానిస్తున్నాం. తక్కువ ఖర్చుతో ప్రజలు వేగంగా ప్రయాణించాలన్నది మా ప్రభుత్వ ఆకాంక్ష. అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం సమకూర్చుతుంది. తెలంగాణ భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలో భాగంగా హైదరాబాద్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. పర్యావరణహితంగా హైదరాబాద్ ను నెట్ జీరో సిటీగా తీర్చిదిద్దాలనేది మా అభిమతం. ప్రపంచంలోనే అత్యుత్తమ మొబిలిటీ అవకాశాలు హైదరాబాద్లో ఉండాలని కోరుకుంటున్నాం. ఎలక్ట్రిక్ వెహికిల్స్ పై మేము ప్రత్యేక దృష్టిని సారించాం. ఎలక్ట్రిక్ వాహనాలపై రోడ్ టాక్స్, రిజిస్ట్రేషన్ చార్జీలు రద్దు చేశాం. భారత దేశంలోనే ఈవీ వాహనాలు అత్యధికంగా అమ్ముడు పోయే రాష్ట్రం తెలంగాణ అన్నారు. మొబిలిటీ ఒక్కటే అన్నింటికీ పరిష్కారం కాదు. ఇప్పుడున్న పరిస్థితులను పర్యావరణ అనుకూలంగా మార్చాల్సిన అవసరం ఉంది. అందుకే గ్రేటర్ హైదరాబాద్ సిటీలో ప్రజా రవాణా వ్యవస్థలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెడుతున్నాం. తెలంగాణ డ్రైపోర్టును నిర్మించి వేర్ హౌజ్ హబ్ గా తీర్చిదిద్దుతున్నాం. తీరప్రాంతం లేని లోటును పూడ్చడానికి ఈ డ్రై పోర్టును మచిలీపట్నం పోర్టుకు రోడ్డు, రైల్వే మార్గాలతో అనుసంధానం చేస్తాం. నగరాల అభివృద్ధికి, వాటి భవిష్యత్తుకు అర్బన్ మొబిలిటీ భవిష్యత్తుకు పునాది. తక్కువ ఖర్చు, తక్కువ సమయంలో చేరుకునే రవాణా సదుపాయాలున్న నగరాలే ఎక్కువ కాలం మనగలుగుతాయి. హైదరాబాద్ నగరంలో 1.2 కోట్లకు పైగా జనాభా ఉంది. దాదాపు 100 కిలోమీటర్లకు పైగా కొత్తగా మెట్రో లైన్లను నిర్మిస్తున్నాం. ఇప్పుడున్న దానికంటే ఇది రెండింతలు ఎక్కువ. నేను నా బృందంతో కలిసి జ్యూరిచ్ నుంచి దావోస్ కు రైలులో ప్రయాణించాం. అదొక అందమైన అనుభూతిని కలిగించే ప్రయాణం. ప్రస్తుతం హైదరాబాద్ చుట్టూ 160 కి.మీ మేరకు ఔటర్ రింగ్ రోడ్డు ఉంది. ఔటర్ రింగ్ రోడ్డు వెలుపల 360 కిలోమీటర్ల ప్రాంతీయ రింగ్ రోడ్డును నిర్మిస్తున్నాం. ఆ రెండు రింగ్ రోడ్లను కలుపుతూ రేడియల్ రోడ్లు కూడా నిర్మిస్తాం. రింగ్ రోడ్లకు అనుబంధంగా రింగ్ రైల్వే లైను నిర్మించాలనే ఆలోచనలున్నాయి. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో అర్బన్ మొబిలిటీపై నా అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఇచ్చినందుకు వరల్డ్ ఎకనమిక్ ఫోరం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ, హీరో మోటార్ కార్ప్ కు కృతజ్ఞతలు అని అన్నారు.

# ఇంకెన్నాళ్లు ఇలా దరఖాస్తుల జాతర

(మొదటి తరువాయి)

ప్రతిసారి 30, 40 రూపాయలు ఖర్చు అవుతుందని, ప్రజాపాలనలో అప్లికేషన్ పెట్టాం, మీ సేవలో అప్లికేషన్ పెట్టాం, ఇప్పుడు మళ్లీ గ్రామసభల్లో అప్లికేషన్ పెట్టుకున్నామని ప్రజలు అంటున్నారని, ప్రజాపాలన కార్యక్రమంలో తీసుకున్న దరఖాస్తులను ఆన్ లైన్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఆన్ లైన్ దరఖాస్తులు కట్టగట్టి పక్కకు పడేయడం వల్ల మళ్ళీ మళ్ళీ దరఖాస్తులు పెట్టుకునే పరిస్థితి ఏర్పడిందని ధ్వజమెత్తారు. సిద్దిపేట పట్టణం గాడిచర్లపల్లి 15వ వార్డ్ లో నిర్వహించిన గ్రామ సభలో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ప్రభుత్వం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. నిర్బంధాల మధ్య గ్రామసభలు నిర్వహిస్తున్నారని, ఎలక్షన్ల ముందు అందరికీ పరమాన్నం పెడుతామన్నారని, ఇప్పుడు అందరికీ పంగనామాలు పెడుతున్నారని ధ్వజమెత్తారు. రుణమాఫీపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని, ఎంతమంది రైతులకు రుణమాఫీ జరిగిందో ప్రభుత్వం చెప్పాలని హరీష్ రావు నిలదీశారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్రభుత్వాన్ని చీమ కుట్టినట్లయినా లేకపోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. ఎగవేతల సిఎం రేవంత్ రెడ్డి, కోతల రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు కోతలు ఎన్నికల తర్వాత ఎగవేతలు అని చురకలంటించారు. రేవంత్ రెడ్డికి నిజాయితీ ఉంటే, చిత్తశుద్ధి ఉంటే యాసంగి వానకాలానికి కలిపి రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏడాదికి ఐదు లక్షల ఇల్లు కడతామని హామీ ఇచ్చారని, ఏడాది పూర్తయిందని ఒక్క ఇల్లయిన ప్రభుత్వం కట్టిందా? అని అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చిన ఇల్లులే తప్ప కట్టిన ఇళ్ళు లేవని హరీష్ రావు ఎద్దేవా చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఎస్సి, ఎస్టిలకు ఇల్లు కట్టుకునేందుకు ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కోటిమంది కూలీలు ఉంటే కోతలు పెట్టి ఆరు లక్షల మందికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వడం సరికాదన్నారు. ప్రతి మహిళకు కాంగ్రెస్ ప్రభుత్వం 30 వేల రూపాయలు బాకీ పడిందని, 13 నెలలు అవుతున్నా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. రేవంత్ రెడ్డి అవ్వాతాతలకు 4000 పెన్షన్ ఎప్పుడు ఇస్తావని ఆయన ప్రశ్నించారు. రైతు భరోసా వానకాలం, యాసంగికి కలిపి 15వేల రూపాయలు ఇవ్వాలని కోరుతున్నామని, వ్యవసాయ కూలీలందరికీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలన్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డు
# ఇందిరమ్మ ఇల్లు

(మొదటి తరువాయి)

ఇస్తామని, ప్రతిపక్షాలు ఆరోపించినట్లు ఎవ్వరూ భయపడొద్దని మంత్రి చెప్పారు. వివిధ గ్రామసభల్లో మంత్రులు ఉత్తమ్, పొన్నం ప్రభాకర్‌లు పాల్గొని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఎవ్వరూ ఆందోళన చెందవద్దన్నారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు గ్రామసభలో ఉత్తమ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాపాలన దరఖాస్తులు అన్నీ పరిశీలిస్తున్నామని చెప్పారు. ఈరోజు దరఖాస్తు ఇచ్చినా రేషన్ కార్డు ఇస్తామని మంత్రి చెప్పుకొచ్చారు. పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలను మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. కాగా, తెలంగాణ వ్యాప్తంగా జనవరి 21 నుంచి గ్రామసభలు ప్రారంభమయ్యాయి. గ్రామసభల్లో కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు భారీగా దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈనెల 24 వరకూ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడంతో పెద్దఎత్తున దరఖాస్తులు వస్తున్నాయి. కాగా, ఈనెల 26న నుంచి అర్హులకు రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేయనుంది. గతేడాది డిసెంబర్‌లో తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే చేసింది. ఈ సర్వేలో చాలామంది తమకు రేషన్ కార్డులు లేవని ఎన్యూమరేటర్ల కు తెలిపారు. ఈ విషయాన్ని ఎన్యూమరేటర్లు పైఅధికారులకు చెప్పారు. అయితే తొలుత అంతా కులగణన సర్వే ఆధారంగా కొత్త రేషన్ కార్డులు ఇస్తారని భావించారు. కానీ గ్రామసభలు పెట్టి నూతన కార్డులు ఇస్తామని మంత్రులు ప్రకటించారు. ఈ మేరకు దరఖాస్తులు వెల్లువలా వస్తున్నాయి. ఈ క్రమంలో అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు రేషన్ కార్డులు ఇస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం కరీంనగర్ జిల్లాలోని నారాయణపూర్‌లో నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని స్పష్టం చేశారు. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో నలభై వేల మందికి మాత్రమే రేషన్ కార్డులు ఇచ్చారని.. కానీ మేం అర్హులందరికి రేషన్ కార్డులు ఇస్తామన్నారు. నలభై లక్షల రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులు చేయనున్నట్లు పేర్కొన్నారు. రేషన్ కార్డుల ద్వారా ఆరు కిలోల సన్నబియ్యం ఉచితంగా ఇవ్వబోతున్నామని రాష్ట్ర ప్రజలకు మంత్రి చెప్పారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పారు. వ్యవసాయయోగ్యమైన భూములకి ఏడాదికి రూ.12 వేలు.. భూమిలేని రైతు కూలిలకి కూడా ఏడాదికి పన్నెండు వేలు ఇవ్వబోతున్నామని తెలిపారు. పెండింగ్‌లో నారాయణ పూర్ రిజర్వాయర్ పూర్తిచేసి తీరుతామని హామీ ఇచ్చారు. నారాయణపూర్ రిజర్వాయర్ నిర్మాణానికి కావాలసిన నిధులు వెంటనే విడుదల చేస్తామని చెప్పారు.

# తెలంగాణలో కొనసాగుతున్న పెట్టుబడుల వేట

(మొదటి తరువాయి)



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కంట్రోల్ ఎస్ సంస్థ ప్రతినిధులు సంతకాలు చేశారు. తెలంగాణలో అత్యాధునిక డేటాసెంటర్ క్లస్టర్‌ను నెలకొల్పేందుకు కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ కంపెనీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు తెలంగాణ బృందంతో భేటీ అనంతరం సంతకం చేసింది. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణ ప్రభుత్వంతో ఈ ఒప్పందం కుదిరింది. ఆర్టిఫిషియల్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఈ కంపెనీ రూ. 10,000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. ఓవరాల్ గా 400 మెగా వాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ రూపొందనుంది. ఈ ప్రాజెక్ట్ దాదాపు 3,600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని తెలంగాణ ప్రతినిధులు అంచనా వేశారు. ఈ సమావేశం అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. తెలంగాణ డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో కంట్రోల్ ఎస్ వారు నెలకొల్పనున్న ఈ డేటా సెంటర్ మరో మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ఐటీ సేవల సామర్థ్యం తెలంగాణలో పెరుగుఉందని, నగరంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని అన్నారు. డేటా సెంటర్ల ఏర్పాటుతో తెలంగాణ ఐటీ సేవలలో మరింత వృద్ధి సాధిస్తాయని కంట్రోల్ ఎస్ సీఈవో శ్రీధర్ పిన్నపురెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి సాంకేతిక అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకోవటంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం చేసుకోవడంపై గర్వంగా ఉందన్నారు. యూనిలీవర్ తెలంగాణలో పెట్టుబడులకు ప్రభుత్వంతో చర్చలు జరిపింది. వినియోగ వస్తువుల తయారీలో యూనిలీవర్‌కు మంచి పేరుంది. కామారెడ్డిలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుతో పాట్న బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు యూనిలీవర్ సంసిద్ధత వ్యక్తం చేసింది. ఆపై టెక్ దిగ్గజం హెచ్‌సీఎల్ సైతం హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకొచ్చింది. 3.2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో పెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. ఈ సెంటర్ ఏర్పాటుతో 5000 మందికి ఉద్యోగాలు వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

# నేటితో బేటీ బచావో, బేటీ పడావోకు పదేళ్లు

(మొదటి తరువాయి)

ఇది ఒక కీలక పరివర్తన, ప్రజల-ఆధారిత చొరవగా మారింది. అన్ని వర్గాల భాగస్వామ్యాన్ని పొందిందని' ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. లింగ అడ్డంకులు, పక్షపాతాలను అధిగమించడంపై ఈ ఉద్యమం దృష్టి సారించిందని, ఆడపిల్లలకు విద్య, అవకాశాలు ఉండేలా చూసేందుకు ఈ కార్యక్రమం మార్గం సుగమం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. ఆడ పిల్లల లింగ నిష్పత్తులను సమతుల్యం చేయడం కోసం ప్రజలతోపాటు వివిధ కమ్యూనిటీ సంస్థలు చేపట్టిన ప్రయత్నాలకు, అంకిత భావానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం పిల్లల లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న జిల్లాలు గణనీయమైన మెరుగుదలను సాధించాయని, అవగాహన ప్రచారాలు లింగ సమానత్వం, ప్రాముఖ్యతను తెలియజేయడంలో హితోదికంగా తోడ్పడ్డాయన్నారు. దేశంలోని మహిళల హక్కులను కాపాడేందుకు, వారి విద్యకు భరోసా కల్పించేందుకు ఈ ఉద్యమాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. 'ఈ ఉద్యమాన్ని కింది స్థాయి నుంచి ఉధృతం చేసిన భాగస్వాములందరినీ అభినందిస్తున్నానన్నారు. మన కుమార్తెల హక్కులను పరిరక్షించడాన్ని కొనసాగిద్దాం, వారి విద్యను నిర్ధారిద్దాం. కలిసికట్టుగా వారి కోసం ఎటువంటి వివక్ష లేకుండా అభివృద్ధి చెందగల సమాజాన్ని సృష్టిద్దాం. రాబోయే రోజుల్లో మన దేశ కుమార్తెలకు గొప్ప పురోగతిని, అవకాశాలను వస్తాయ్' అని మోదీ అన్నారు

# సోయిలేని కాంగ్రెస్ పాలన

(మొదటి తరువాయి)

ఆఫీసులో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గూండాలు దివ్యాంగుడైన మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని బూతులు తిడుతూ పోలీసుల ముందే దాడికి పాల్పడ్డారని మండిపడ్డారు. దాడి చేసింది మంత్రి గూండాలు అయితే.. పోలీసులు భూపాల్ రెడ్డిని అరెస్ట్ చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారని ఫైర్ అయ్యారు. ప్రశ్నించిన తమ నేతను అరెస్ట్ చేసి.. దాడి చేసిన వారిమీద ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇదీ కాంగ్రెస్ అరాచక పాలన తీరని మండిపడ్డారు. తమ నాయకుడు కంచర్ల భూపాల్ రెడ్డి మీద జరిగిన పాశవిక దాడిని ఖండిస్తున్నానన్నారు. బాధ్యులపై కేసులు నమోదు చేయాలని రాష్ట్ర డీజీపీని కోరుతున్నానని కేటీఆర్ ఎక్స్‌లో పేర్కొన్నారు ఇదిలాఉండగా.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ తలసాని శ్రీనివాసరావు ఇంట్లో సమావేశమయ్యారు. నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించారు. కేటీఆర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో కంచెలు వేసి కాపాడిన ప్రభుత్వ పార్కులకు కాంగ్రెస్ పాలనలో రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డికి పాలన చేతకాదనే నిజాన్నిహైదరాబాద్ ప్రజలు అర్థం చేసుకున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన కట్టడాలు, నిర్మాణాల నిర్వహణ కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కాపాడాలని ఈ ప్రభుత్వానికి సోయి లేకపోవడం దురదృష్టకరమని అన్నారు.

# కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తులు

(మొదటి తరువాయి)

పెద్ద నగరాన్ని తలపిస్తోంది. ఇందుకు సంబంధించి కొన్ని చిత్రాలను భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ తాజాగా విడుదల చేసింది. స్పేస్ సెంటర్ నుంచి కుంభమేళా ఏరియాను ఉపగ్రహాలు తీసిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్టు చేసింది. మహాకుంభ మేళాకు సంబంధించిన ఏర్పాట్లు చేయకముందు, చేసిన తర్వాత తీసిన ఫొటోలను షేర్ చేసింది ఇస్రో. ఆ ఫొటోల్లో గతేడాది ఏప్రిల్‌లో మహాకుంభ్ ప్రాంతం మొత్తం నిర్మానుష్యంగా కనిపించింది. ఇక డిసెంబర్ 22 నాటికి నిర్మాణాలు వెలిశాయి. ఈ నెల 10న తీసిన ఫొటోల్లో ఓ పెద్ద నగరాన్ని తలపించేలా మహాకుంభ్ ప్రాంతం దర్శనమిచ్చింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. సంక్రాంతి రోజున ప్రారంభమైన (జనవరి 13) మహా కుంభమేళా ఫిబ్రవరి 26వ తేదీన మహాశివరాత్రితో ముగుస్తుంది. 45 రోజులపాటు సాగనున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరయ్యే భక్తుల సంఖ్య 50 కోట్లు దాటుతుందని యూపీ సర్కార్ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో కోట్లాది మందికి తగిన రీతిలో ఏర్పాటు చేసింది యూపీ ప్రభుత్వం. సుమారు లక్షా 60 వేల టెంట్లను ఏర్పాటు చేశారు. లక్షా 50 వేల టెయిలెట్లను నిర్మించారు. దాదాపు 15వేల మంది శానిటేసన్ వర్కర్లు పనిచేయనున్నారు. 1250 కిలోమీటర్ల దూరం పైప్‌లైన్ వేశారు. 67 వేల ఎల్ఈడీ లైట్లు, రెండు వేల సోలార్ లైట్లు, మూడు లక్షల వృక్షాలను ఏర్పాటు చేశారు. హెల్త్‌కేర్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. వంద బెడ్లతో సెంట్రల్ ఆస్పత్రిని సెటప్ చేశారు. రెండు 20 పడకల సబ్ సెంటర్ ఆస్పత్రులను, 25 ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇక కుంభమేళా ప్రాంతంలో 125 అంబులెన్సులు అందుబాటో ఉంటాయి. రాయ్‌బరేలీలోని ఎయిమ్స్ వైద్యులు నిత్యం అందుబాటులో ఉంటారు. మతపరమైన అకాడాలకు కూడా ప్రత్యేక టెంట్లను కేటాయించారు.

# బీజేపీని ఇరుకున పెట్టేందుకు ప్లాన్

(మొదటి తరువాయి)

హామీలను గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను రిలీజ్ చేశారు. మధ్య తరగతి ప్రజలను ఆకట్టుకునే ఏడు అంశాలను ఈ మేనిఫెస్టోలో పెంచుపర్చారు. ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే కేంద్ర వార్షిక బడ్జెట్‌లో మధ్య తరగతి ప్రజలకు మేలు చేసేలా ఉండాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లతో బీజేపీని ఆప్ కేంద్ర ప్రభుత్వం ముందుంచిన ఏడు డిమాండ్లు ఇవే..కేంద్ర బడ్జెట్‌లో ఎడ్యుకేషన్ కేటాయింపులను 2 శాతం నుంచి 10 శాతానికి పెంచాలి. ప్రైవేట్ స్కూల్ ఫీజులపై ప్రభుత్వ నియంత్రణలో ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఉన్నత విద్య చదివే వారికి సబ్సిడీలు, స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలి. హెల్త్ బడ్జెట్‌ను 10 శాతానికి పెంచాలి. అలాగే ఆరోగ్య బీమా ప్రీమియం చెల్లింపులపై పన్ను రద్దు చేయాలి. ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని ప్రస్తుత రూ.7 లక్షల నుంచి 10 లక్షలకు పెంచాలి. నిత్యావసర సరకులపై జీఎస్టీని ఎత్తివేయాలి. సీనియర్ సిటిజన్లకు బలమైన రిటైర్మెంట్ ప్లాన్, పెన్షన్ స్కీమ్స్ తీసుకురాలి. దేశ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో సీనియర్ సిటిజన్లకు ఉచిత వైద్య సదుపాయాన్ని కల్పించాలి. దేశ వ్యాప్తంగా రైలు ప్రయాణ టికెట్లలో సీనియర్ సిటిజన్లకు 50 శాతం రాయితీ కల్పించాలి.

తరంగాలు
Tharangalu Daily News Paper

# ఇందిరమ్మ ఇండ్ల అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి





- భూక్యా రమేష్ డిమాండ్
- అధికారులను నిలదీసిన సీపీఎం నేతలు.
- 35 వార్డులో ప్రజా ప్రతినిధులపై అధికారులపై తిరగబడ్డ ప్రజలు
- పోలీసులతో నడిచిన ఇందిరమ్మ సభ



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో/ జనవరి 22(తరంగాలు):** స్థానిక 35వ వార్డులో ప్రారంభమైన ఇందిరమ్మ ఇండ్ల ప్రజలకు కేటాయింపుల అవకతవకలు జరిగాయని ఉన్నవారికి ఇల్లు వచ్చాయని లేనివారికి అర్హత ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని వెంటనే విచారణ జరిపి అర్హులైన వారికి కేటాయించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ అధికారులను డిమాండ్ చేశారు. కొత్తగూడెం పట్టణంలో 35 వార్డులో బుధవారం జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు తదితర సమస్యలపై స్పష్టమైన హామీ ఇవ్వాలని దరఖాస్తుదారులకు జాబుతారీతనంగా రసీదులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలు అర్హులైన ప్రజలు దరఖాస్తు చేసుకున్న సంక్షేమ పథకాలు వారికి దక్కుతాయన్న ఆశతో వేయికళ్లతో ఎదురుచూస్తున్న ఇందిరమ్మ సభలో అర్హులైన పేదలకు నిరాశ మిగిలిందని అక్రమాలు చోటు చేసుకున్న నేపథ్యంలో విచారణ చేపట్టాలని భూక్యా రమేష్ సూచించారు. ఇందిరమ్మ ఇల్లు కేటాయింపులో పారదర్శకత లోపించిందని అర్హులైన వారికి కాకుండా అనర్హులకు కూడా ఇందిరమ ఇండ్లు మంజూరు అయ్యాయని అర్హత కలిగిన వారికి రేషన్ కార్డులు రాలేదని రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు కాలేదని ఇందిరమ్మ ఇల్లు దరఖాస్తు చేసుకోవాలంటే రిజిస్ట్రేషన్ పట్టా ఉండాలని పట్టా లేకుంటే ఇందిరమ్మ ఇండ్లు రాదని అనేక సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారని వాటికి సరైన సమాధానం ఇవ్వలేక అధికారుల వద్ద స్పష్టత లేకపోవడం వల్ల ఇందిరమ్మ సభ అంతా గందరగోళంగా మారి స్పష్టత లోపించిందని భూక్య రమేష్ విమర్శించారు. నిజమైన లబ్ధిదారులకు ఇండ్లు రాకపోతే వెంటనే విచారణ చేపడతామని రానివారు కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ రవీందర్ సిపిఎం నేతలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఎం నాయకులు ఎన్ ఎస్ రాజు, హరి, గిరి ప్రసాద్, బన్సీలాల్, సునీల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

-అనిశెట్టిపల్లి గ్రామ సభలో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 22 (తరంగాలు):** ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాల అమలులో భాగంగా నిర్వహించు గ్రామసభలలో రెండవ రోజు బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ లక్ష్మీదేవిపల్లి మండలం అనిశెట్టిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో పాల్గొన్నారు. గ్రామసభ తీరు దరఖాస్తు ప్రక్రియను సమీక్షించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో మండల ప్రత్యేక అధికారి గ్రామపంచాయతీ సెక్రటరీ నాలుగు సంక్షేమ పథకాల అర్హుల జాబితాను సభకు చదివి వినిపించారు. అర్హుల జాబితాలో వచ్చిన అభ్యంతరాలను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు గ్రామీణాభివృద్ధికి దోహదపడతాయి అన్నారు. ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఈ గ్రామ సభలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. అర్హులకు జాబితాలో పేరు రానివారు ఆందోళన చేయాల్సిన అవసరం లేదని గ్రామ సభలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో దరఖాస్తులు సమర్పించాలని అన్నారు. గ్రామ సభల నిర్వహణ అర్హులను అనర్హులను గుర్తించడానికి అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడానికి అని ఆయన తెలిపారు. దరఖాస్తుదారులు గ్రామ సభలలో కానీ ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాలలో సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పీవీ చలపతిరావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ పంచాయతీ సెక్రటరీ సంబంధిత అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎం జె ఎఫ్ బలోపేతానికి కృషి చేయాలి

-ఎం జె ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక
-ఏబిసిడి వర్గీకరణగా ధ్యేయంగా పనిచేయాలంటున్న మాదిగ జర్నలిస్టులు



**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి 23, తరంగాలు** ఎంజే ఎఫ్ బలోపేతానికి మాదిగ జర్నలిస్టుల కృషి చేయాలని ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు పడిశాల రఘు అన్నారు. కోదాడ నియోజకవర్గ ఎం జె ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక కోదాడ పట్టణంలో స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో బుధవారం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి నాగరాజు అధ్యక్షతన ఎం జె ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మాదిగ జర్నలిస్టులపై దాడులకు దిగిన కులం పేరుతో దూషించిన అందరం ఒకే కలిసికట్టుగా న్యాయం జరిగే వరకు పోరాడాలని అన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలలో తప్పనిసరిగా మాదిగ జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అనంతరం కోదాడ నియోజకవర్గ ఎం జె ఎఫ్ నూతన అధ్యక్షునిగా చెరుకుపల్లి శ్రీకాంత్ ఉపాధ్యక్షులుగా చీమ చంద్రశేఖర్, మాతంగి సురేష్, ప్రధాన కార్యదర్శి తమలపాకుల లక్ష్మీనారాయణ , కోశాధికారిగా మందుల రాంబాబు, సహాయ కార్యదర్శిగా ,కుడుముల శివ, ఎంజెఎఫ్ కోదాడ ప్రచార కమిటీ కార్యదర్శి ఏపూరి సునీల్ రత్నాకర్ ,ఉపాధ్యక్షులుగా కలకొండ బుచ్చి రాములు కార్యదర్శిగా నేలమర్రి శ్రీకాంత్ గౌరవ సలహాదారులుగా బంక వెంకటరత్నం ,తోళ్ల గురునాథం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతన కమిటీకి రాష్ట్ర నాయకులు పడిశాల రఘు నియామక పత్రాలను అందజేశారు అనంతరం నూతన కమిటీని పూలమాల సాలువులతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆళ్ళూరు చరణ్ , సుజన్ సుజిత్,సన్నీ దేవిడ్, తదితరులు పాల్గొన్నారు,

# అమ్మ పేరుతో ఒక మొక్క నాటండి

హరిత మిత్ర అవార్డు గ్రహీత.దైద వెంకన్న ........



**మహబూబాబాద్ బ్యూరో జనవరి 22 (తరంగాలు)** జిల్లా కేంద్రంలో ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఇందిరా నగర్ కు చెందిన కొండపాకల జగన్ కు పువ్వులా మొక్కలు షో మొక్కలు పంపిణి చేశారు. ప్రధాన మంత్రి పిలుపు మేరకు అమ్మ హరిత దీక్షలో భాగంగా అమ్మ పేరుతో ఒక లక్ష మొక్కలు నాటాలని సంకల్పంతో నేటి వరకు 3000 మొక్కలు పంపిణి చేశామని తెలిపారు. ఈ సందర్భంగా మొక్కల సంరక్షకులు దైద వెంకన్న మాట్లాడుతూ మనం రోజు ఇంత అందంగా జీవిస్తున్నము అంటే కారణం అమ్మ. అందుకే ప్రతి ఒక్కరు మీ అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు. అమ్మకు మించిన దైవం ఏది మనకు లేదు. అంతరించి పోతున్న జీవవైవిధ్యాన్ని రక్షించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు. మీకు మొక్కలు కావాలి అంటే మా ఇంటి వద్ద మీకు ఇచ్చేందుకు మొక్కలు ఉన్నాయని తెలిపారు.

# ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలు



**మఠంపల్లి, జనవరి 23,తరంగాలు** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందించటమే ప్రభుత్వ ఉద్దేశమని మఠంపల్లి మండల అభివృద్ధి అధికారి బాలణాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మంచ్య తండా లో జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిషన్ నాయక్,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మాలోతు రవినాయక్,మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మాలోతు బాబు నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ మాలోతు రవి నాయక్, మాజీ సర్పంచ్ లు కిషన్ నాయక్ అంగన్ వాడి కార్యకర్తలు, ఆశ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఇదేనా ప్రజాపాలనా?



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో/ జనవరి 22(తరంగాలు):** పోలీసుల పహారా మధ్య గ్రామ సభలు ఎందుకు నిర్వహిస్తున్నారని...? ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా ఎందుకు వ్యవహరిస్తున్నారని..ఇదేనా ప్రజాపాలన అంటూ బిజెపి లక్ష్మీదేవిపల్లి మండల బీ జే పి అధ్యక్షులు మాలోత్ గాంధీ నాయక్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రారంభమైన గ్రామ సభల తీరు బాగోలేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి, మంత్రులు పాలన గాలికి వదిలేసి విదేశాల్లో తిరుగుతుంటే గ్రామ సభలు పోలీసుల కనుసన్నల్లో జరపడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలపై నిలదీస్తున్న ప్రజలను ప్రభుత్వ ఆదేశాలతో పోలీసులు భయ భ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. గ్రామ సభల్లో పాల్గొన్న అధికారులను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై ప్రజలు నిలదీస్తూ నోటి కొచ్చినట్లు తిడుతున్నారని అది బాధాకరమన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో సిపిఐ, కాంగ్రెస్ నాయకులకే పెద్దపీట వేస్తున్నారంటూ జనం ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిలదీస్తున్నారన్నారు. గ్రామ సభల్లో ప్రజల వ్యతిరేకత చూశాక ప్రభుత్వంపై ఎంత ఆగ్రహంగా ఉన్నారో తేటతెల్లమైందన్నారు. ఆరు హామీల్లో రైతు రుణమాఫీ ఇప్పటికీ పూర్తిగా అమలు చేయలేదన్నారు. అమలు చేయనప్పుడు హామీలు ఇవ్వడం ఎందుకని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏ పథకం పెట్టిన అందులో లాబింగ్ లే ఉంటాయి తప్ప ప్రజలకు న్యాయం జరగదని ఇద్దేవా చేశారు. రేషన్ కార్డు ఇవ్వడానికి కూడా ఇబ్బంది ఎందుకు పేదలకు బియ్యం కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఇండ్లు ఇవ్వడానికి కూడా ప్రభుత్వం ఇబ్బంది పడుతుందన్నారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పగడ్బందీ చర్యలు తీసుకోవాలని మాలోత్ గాంధీ నాయక్ డిమాండ్ చేశారు.

## జిల్లా పోలీస్ అధికారుల సంఘం వార్షిక క్యాలెండర్ ఆవిష్కరణ



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 22(తరంగాలు):** జిల్లా పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2025 సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం ఎస్పీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు అధికారులు సిబ్బంది సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు. వారి సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యానారాయణ, కార్యాలయ ఏవో మంజ్య నాయక్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, హెూమ్గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఉపధ్యాక్షుడు ఏశోబు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.వెంకటేశ్వర్లు, జానీమియా తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందచేసిన బోడిగే శ్రీహరి




**ఆలేరు ఆర్సీ, జనవరి 22(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో తన తండ్రి విగ్రహం డివైడర్లో ప్రతిష్ట చేసుకొనుటకు స్థలం కేటాయించి, అనుమతులు ఇవ్వాలని, మున్సిపల్ కమిషనర్ కు ఓ పౌరుడు అర్జీ పెట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే మున్సిపల్ కేంద్రానికి చెందిన బోడిగే శ్రీహరి అనే వ్యక్తి బుధవారం మున్సిపల్ ఆఫీసులో కమిషనర్కు రాతపూర్వకంగా వినతి పత్రం అందజేశారు. అనంతరం బొడిగే శ్రీహరి విలేకరులతో మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం స్మశాన వాటికలో మా నాన్న జ్ఞాపకార్థం నిర్మించుకున్న సమాధిని అప్పటి పాలకవర్గం అభివృద్ధి పేరుతో సమాధులను తొలగించారని తెలిపారు. అప్పటినుండి మా నాన్నగారి సమాధి తిరిగి నిర్మించుకొనుటకు అప్పటి మున్సిపల్ కమిషనర్కు అర్జీ కూడా చేశానని అన్నారు. మున్సిపల్ కేంద్రంలోనీ డివైడర్లో ఇప్పటికే ఎందరో మహనీయుల విగ్రహాలను ప్రతిష్టాపన చేశారని అందుకు మున్సిపల్ ఆఫీసు నుండి అనుమతులు కూడా ఇచ్చారని అన్నారు. గత కొద్దిరోజుల క్రితం చెరువు కట్ట దగ్గర పద్మశాలి సంఘం ముందు ప్రైవేట్ వ్యక్తుల విగ్రహ ప్రతిష్ట కోసం మున్సిపల్ ఆఫీసు నుండి అనుమతులు ఇచ్చారని తెలిసి, మా నాన్నగారి విగ్రహాన్ని కూడా ప్రతిష్ట చేసుకోవడానికి డివైడర్లో స్థలాన్ని కేటాయించి, అనుమతులు ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్న బోడిగే శ్రీహరి.

## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న



**ఆలేరు ఆర్సీ, జనవరి 22(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో గత ఐదు రోజులుగా శివ దీక్ష చేస్తున్నటువంటి శివ స్వాములకు మండల కేంద్రానికి చెందిన రైతు సామ వెంకట్ రెడ్డి మణెమ్మ దంపతులు వారి కుమారుడు సామ శేఖర్ రెడ్డిలు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా శివ స్వాములు మాట్లాడుతూ వారికి వారి కుటుంబానికి ఆ శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి కరుణాకటాక్షం ఉంటుందని వారికి అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు కలగచెయాలనీ ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు నరసింహ, భరత్, ఉపేందర్, విజయ్, శ్యామ్, బిక్షపతి,సాయి రెడ్డి సాయి,మధు, శివ, రవి,విప్లవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అర్హులకు అన్యాయం జరగకూడదు





**-శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 22 (తరంగాలు):** ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అర్హులకు అన్యాయం జరగకూడదని శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని పాత కొత్తగూడెం 4వ వార్డులో ఇందిరమ్మ ఇళ్లు రేషన్ కార్డులు రైతు భరోసా అర్హుల కొరకు ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన వార్డు సభలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గంలో అధికారులు లబ్ధిదారుల ఎంపికల విషయంలో అర్హులైన వారికి అన్యాయం జరగకుండా చూడాలని అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించాలని ఎక్కడ అవినీతికి తావిలేకుండా పారదర్శకంగా ఈ ఎంపిక జరగాలని నో రికమండేషన్స్ అని ఇందిరమ్మ కమిటీలు లబ్ధిదారుల ఎంపికలో అధికారులకు పూర్తిస్థాయి సమాచారాన్ని తెలియజేస్తూ న్యాయబద్ధంగా ఎంపిక చేయాలని కోరారు. విడతల వారీగా నియోజకవర్గ వ్యాప్తంగా మంజూరయ్యే ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేదవాడి అందే విధంగా చూస్తానని అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు అందే విధంగా చూడాలని రైతు భరోసా విషయంలో అర్హులైన ప్రతి రైతుని గుర్తించాలని అధికారులని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, అధికారులు అర్ ఐ అలిమ్, వార్డు ఆఫీసర్స్ రమూర్తి, నాగశ్రీ, జూనియర్ అసిస్టెంట్ రవికుమార్, బిల్ కలెక్టర్ సంతోష్, రికార్డు అసిస్టెంట్ జవిద్ పాషా, వార్డు మెంబర్ సుజాత, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, భాగ్యలక్ష్మి, సాంబ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి ఎమ్మెల్సీ కవిత





**ఆలేరు ఆర్సీ, జనవరి 22(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత. కవిత మాట్లాడుతూ యదగిరిగుట్టను కేసీఆర్ మహాద్భుతంగా అభివృద్ధి చేశారు. యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి. యదగిరిగుట్టలో మిగిలిన పనులను పూర్తి చేయాలి. ఉమ్మడి నల్లగొండ అంటేనే చైతన్యానికి మారు పేరు. కేసీఆర్ నాయకత్వం లో నల్గొండ అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగింది. మిషన్ భగీరథ తో నీళ్లు ఇవ్వడం ద్వారా నల్లగొండ జిల్లాలో జీరో ఫ్లోరైడ్ అని పార్లమెంట్ లో ప్రకటించారు. నల్లగొండ జిల్లాలో కేసీఆర్ చేసిన అద్భుతం అది. మూసి నది కాలుష్యానికి కారణం కాంగ్రెస్. మూసి నదిని శుద్ధి చేయాలని కేసీఆర్ నడుం బిగించారు. ఎస్టీపీ ప్లంట్లను ఏర్పాటు చేసింది కేసీఆర్. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ మూసిని ఎటిఎంగా మార్చుకున్నారు. మూసి పేరుతో కోట్ల ప్రజాధనం లూటీ చేస్తున్నారు. మూసి ప్రక్షాళన అంటూ పేదలను రోడ్డున పడేస్తున్నారు. పేదల ఇల్లు కులుస్తున్నారు. మూసి ప్రాజెక్టులో ధనాన్ని దోచి, ఢిల్లీకి కప్పం కట్టెలా కాంగ్రెసు కుట్ర చేస్తుంది. రౌడీ ముకలతో దాడులకు దిగుతున్నారు కాంగ్రెస్ వాళ్లు. భౌతిక దాడులు చేస్తున్నారు. 61 లక్షల సభ్యత్వాలు ఉన్న పార్టీ మా బిఆర్ఎస్ మేము తల్చుకుంటే కాంగ్రెసు నాయకులు ఎక్కడ తిరగలేరు. పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాల ఏర్పాటు చేసినం. ఉమ్మడి నల్లగొండలో 3 మేడీకల్ కాలేజీలను ఏర్పాటు చేసినం. అద్భుతమైన కలెక్టరేట్లను కట్టినం. ఆదాయాన్ని పెంచి పేదలకు పంచేలా మా పాలన సాగింది. కాంగ్రెస్ ఇప్పుడు పెడుతున్న గ్రామ సభలు గందరగోళంగా మారాయి. లబ్ధిదారులకు పథకాలు రాకపోవడంతో ప్రజలు ఆగ్రహం గా వున్నారు .ప్రభుత్వంపై తిరుగుబాటు మొదలైంది. అన్ని పథకాల్లో కోతలు పెట్టారు. దాన్యం కొనుగోళ్లలో గోల్ మాల్ చేశారు. 10 శాతం కూడా దాన్యాన్ని కొనుగోలు చేయలేదు. నీటి ప్రాజెక్టులను మూలకు పడేసారు. నల్లగొండ జిల్లాలో ఎక్కడికక్కడ ప్రాజెక్టులు నత్తనడక నడుస్తూన్నాయ్. సాగర్ ను కెఆర్ఎంబీకి అప్పజెప్పారు కాంగ్రెస్ వాళ్లు ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ యాసంగి లో ఎస్ఆర్ఎస్పీ కింద నీళ్లు ఇవ్వకుండా పంటలను ఎండబెట్టారు. కేసీఆర్ ఆనవాళ్ళు తుడిచేయాలని కుట్ర చేస్తున్నారు. అది ఎవ్వరి వల్ల సాధ్యం కాదు. కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టే రోజులు వచ్చాయి. పెన్షన్లు పెంచలేదు. కాంగ్రెస్ అంటేనే ప్రజలు భయపడుతున్నారు అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పత్రికల వారితో మాట్లాడుతూ అన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు, పదివేల వేతనం ఇవ్వాలి..

**-జల్లే జయరాజ్ సిఐటియు మండల కార్యదర్శి.**




**కేసముద్రం, జనవరి 22, (తరంగాలు)** కేసముద్రం మండల కేంద్రంలోని వివిధ పాఠశాలలను సందర్శించిన అనంతరం, మధ్యాహ్న భోజన కార్మికులను ఉద్దేశించి. సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ గత కొన్ని ఏళ్ల నుండి వివిధ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న కార్మికులకు అతి తక్కువ వేతనాలు ఇస్తూ ప్రభుత్వాలు శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని అన్నారు. ఆయా పాఠశాలల్లో వంట గదులు లేక ఆరుబయట చెట్ల క్రిందనే విద్యార్థులకు వంటలు వండి పెడుతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకం విద్యార్థిని, విద్యార్థులకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. కానీ మధ్యాహ్న భోజన కార్మికులకు సరైన వేతనాలు లేక బయట అప్పులు తెచ్చి బిల్లులు రాక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వ స్కూల్లో ఎక్కడైతే వంటగదలు లేని చోట ఒంట గదులు నిర్మించాలని, కోడిగుడ్లు ,వంట గ్యాస్ ప్రభుత్వమే సప్లై చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేము అధికారంలోకి వచ్చినట్లయితే మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు పదివేల రూపాయలు ఇస్తామని చెప్పి సంవత్సరం అయినా కూడా ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు పదివేల రూపాయలు వేతనం ఇవ్వాలని , ప్రతి నెల నెల బిల్లులు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది. ఈ కార్యక్రమంలో కొమ్మాల నలిని,రమ, యాదమ్మ ,ఐలమ్మ ,శోభ ,శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

# రెండవరోజు ప్రజాపాలన గ్రామ సభలో
# పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**ఆలేరు ఆర్సీ, జనవరి 22(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం ధర్మారం,ఇబ్రహీంపూర్ గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామ సభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి,ఆలేరు మార్కెట్ చైర్మన్ అయినాల చైతన్య రెడ్డి, డిఆర్డిఓ టి నాగిరెడ్డి, మండల తహశీల్దార్ దేశ్య నాయక్, ఎంపిడిఓ ఝాన్సీ లక్ష్మీబాయి సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు,రైతు భరోసా,ఆత్మీయ భరోసా పథకాలు,ప్రతి అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వాలనే ఉదేశ్యం తో ఈ ప్రజాపాలన గ్రామ సభ నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామ సభలో లబ్ధిదారులను ఎంపిక చేసి అదేవిధంగా ఇంకా ఎవరైనా నిజమైన లబ్ధిదారులు ఉండి ఎంపిక కాకపోతే మళ్ళీ పేర్లు నమోదు చేసుకొనే అవకాశం కల్పించడం కోసమే ఈ గ్రామ సభను నిర్వహిస్తున్నామన్నారు. మొదటి దశలో సొంత స్థలం కలిగి ఉండి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షలతో కట్టిస్తామన్నరు.ఈ నాలుగు రోజులపాటు జరిగే ప్రజా పాలన గ్రామ సభలలో ఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డుకి, ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించి గుర్తిస్తామన్నారు.ఈ కార్యక్రమాలన్నీ నిరంతరంగా జరుగుతాయి. ఈ జనవరి 26 కు కొంత మందికి మిగతా వారికి దశలవారీగా ఈ కార్యక్రమాలన్నీ అమలు చేయబోతున్నాం.ఎలక్షన్లో మాట ఇచ్చినట్టు 2 లక్షల వరకు రుణమాఫీని 22,000 కోట్లతో చేశామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అర్హులందరికీ అందిస్తున్నామని, మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీకి ప్రతినెల 300 కోట్లు కడుతున్నాం. గ్యాస్ సిలిండర్లు 500 కే ఇస్తున్నామన్నారు. ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఆశీస్సులతో ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తున్నామన్నారు. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియన్నారు. రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఆరు లక్షల రేషన్ కార్డులు కట్ చేసి 40 వేల రేషన్ కార్డులు ఇచ్చారన్నారు.మన ప్రజా ప్రభుత్వంలో వాళ్ళు చేసిన తప్పులు, అప్పులను సరిజేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామన్నారు.కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వబోతున్నామన్నారు. అదేవిధంగా గత సంవత్సర కాలంలో 20 రోజులు ఉపాధి హామీ పని చేసిన భూమిలేని నిరుపేదలు అందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, ఇస్తామన్నారు. గుట్టలకు కొండలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు కాకుండా వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా సంవత్సరానికి ఎకరానికి 12000 ఇవ్వబోతున్నామని అన్నారు.



# దళితుల మత స్వేచ్ఛ ను
# హరిస్తున్న చట్టాలను వెంటనే సవరించాలి

**-డాక్టర్ కె. బాబురావు విశ్రాంత ఐపీఎస్, సి. ఆర్ .ఐ .ఐ జాతీయ అధ్యక్షులు ,**

**-సి.ఆర్ .ఐ.ఐ. దేశవ్యాప్తంగా సేవలు అందించడం అభినందనీయం**

**- మహబూబాబాద్ జిల్లా పాస్టర్స్ అండ్ లే లీడర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు**

**- బిషప్ పిల్లి కుమారస్వామి**

**కేసముద్రం,జనవరి 22, ( తరంగాలు)** మహబూబాబాద్ లోని యేసు క్రీస్తు ప్రార్థన మందిరంలో నిన్న సివిల్ రైట్స్ ఇన్షియేటివ్ ఇంటర్నేషనల్ (సి. ఆర్. ఐ. ఐ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పాస్టర్ క్రిస్టఫర్ డేవిడ్, మరియు బిషప్ పిల్లి కుమారస్వామి, బిషప్ మల్లెపాక తిమోతి ల ఆధ్వర్యంలో జరిగిన పాస్టర్లు, లీడర్ల సమావేశంలో డాక్టర్ కె. బాబురావు,(విశ్రాంత అదనపు డీజీపీ, సి.ఆర్.ఐ.ఐ జాతీయ అధ్యక్షులు) ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.సభలో ఆయన మాట్లాడుతూ, క్రైస్తవులను మత మార్పిడి వాదులుగా చిత్రీకరించి, వారిపై దాడులు చేయడం భారత రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని, ఇది ఆర్టికల్ 21కు పూర్తిగా వ్యతిరేకమని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టికల్ 25 ప్రకారం ప్రతి పౌరుడికి మత స్వేచ్ఛ హామీ ఇచ్చిన దేశంలో, మత మార్పిడి నిరోధక చట్టాల అమలుకు నైతికత లేదని స్పష్టం చేశారు.చర్చిలు కూల్చడం, మైనారిటీలను భయపెట్టడం, హింసించడం వంటి ఘటనలు సమాజంలో అనిశ్చితిని సృష్టిస్తున్నాయని, ఇది ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా మారిందని అన్నారు. దళితులకు మత స్వేచ్ఛను నిరాకరించిన 1950 రాష్ట్రపతి ఉత్తర్వును రద్దు చేయడానికి పోరాడాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు.రాజ్యాంగ విలువలు మరియు మానవ హక్కుల పరిరక్షణ కోసం ప్రతి పౌరుడి బాధ్యతను గుర్తుచేసిన ఆయన, క్రీస్తును నమ్మిన దళితులపై అనేక వివక్షలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మత మార్పిడి నిరోధక చట్టాల వెనుక వర్ణధర్మం అమలుకై జరుగుతున్నదని ఆయన ఆరోపించారు.న్యాయపరమైన చర్యల కోసం గ్రామీణ స్థాయి నుంచి ఉద్యమ నిర్మాణం ప్రారంభమైందని, సుప్రీం కోర్టులో వ్యాజ్యమాడాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. దళితుల మత స్వేచ్ఛపై నియమించిన జస్టిస్ బాలకృష్ణన్ కమిషన్ కు విస్తృతంగా విజ్ఞాపన పత్రాలు సమర్పించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా పాస్టర్స్ అండ్ లే లీడర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బిషప్ పిల్లి కుమారస్వామి, మాట్లాడుతూ విశ్రాంతి తీసుకొనే వయస్సు లో కూడా పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణ కోసం సి.ఆర్.ఐ.ఐ ని స్థాపించి దేశవ్యాప్తంగా సేవలు అందించడం అభినందనీయం అని అన్నారు.ఈ సమావేశంలో ఆ సంస్థ జాతీయ కార్యదర్శి ఫ్రాంక్లిన్ సుధాకర్, సీనియర్ జర్నలిస్ట్ మరియు సామాజిక రాజకీయ విశ్లేషకులు డాక్టర్ పులుగుజ్జు సురేష్, ప్రొఫెసర్ జేజే థామస్ , బిషప్ మల్లెపాక తిమోతి, ఆరికట్ల వెంకట్ రెడ్డి, జిల్లా వ్యాప్తంగా అధికసంఖ్యలో పాస్టర్లు మరియు యువకులు పాల్గొన్నారు.




# నిరుపేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం
# ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలు అందిస్తాం

**-23 వ వార్డులో వార్డు సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**ఆలేరు ఆర్సీ, జనవరి 22(తరంగాలు):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా బుధవారం రోజు భువనగిరి పట్టణ పురపాలక సంఘం ఆధ్వర్యంలో 23వ వార్డులో వార్డు సభ కార్యక్రమాన్ని స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 6 గ్యారంటీ పథకాలను ప్రజలందరికీ అందించాలని ప్రజల వద్దకే అధికారులను వచ్చే విధంగా వార్డు సభలు ఏర్పాటు చేసి ప్రజల నుండి నేరుగా అర్జీలను తీసుకోవడం జరుగుతుంది. ఖాళీ స్థలం కలిగి ఉండి ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా 5 లక్షల రూపాయలతో ఇండ్లు నిర్మాణం చేపిస్తామని, గత పది సంవత్సరాల నుండి నూతనంగా వివాహాలు చేసుకున్న దంపతులకు రేషన్ కార్డు లేక అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు వాళ్లకు అందకపోవడం వల్ల పేద ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నరని రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరికి నూతనంగా రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు. అలాగే రైతు భరోసా పథకం ద్వారా వ్యవసాయ యోగ్యమైన భూములకు 12000 రూపాయలను పంట పెట్టుబడి సహాయంగా అందిస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలంలోనే పేద ప్రజలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తే, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి రాజు, బర్రె మహేందర్, గోపే బాబు, తోట మహేందర్, బర్రె నరేందర్, కసరబోయిన సాయి, ప్రభాకర్, పోకల నాగరాజు, పట్నం వేణుగోపాల్, బర్రె క్రాంతి, గోపేరాజు, బుషపాక రవి, పూజిత, రాధిక, ఇందిరా, వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.





## ప్రజాపాలన గ్రామ సభకి హాజరైన అదనపు కలెక్టర్ వీరారెడ్డి




**ఆలేరు ఆర్సీ, జనవరి 22(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం మొరిపిరాల,మోదుగుకుంట గ్రామాల్లో బుధవారం రోజు ప్రజపాలన గ్రామ సభకి హాజరైనా అదనపు కలెక్టర్ వీరరెడ్డి .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనర్హులకు అవకాశం లేకుండా అర్హులైన వారందరికీ ఈ పథకాలలో అవకాశం కల్పించటం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారులు ఎంపిడిఓ జె రాములు నాయక్, పశువైద్యులు డాక్టర్ గిరి, ఎంపిఓ అరుణ,ఏపీఓ బి రమేష్,టిపి డి నిర్మల,పంచాయతీ కార్యదర్శులు,ఆంబోజు శేఖర్,రాఘవేందర్,మేడి స్వామి, సిహెచ్ జనరంజన్, ఆశకార్యకర్తలు, ఉపాధి హామీ సీనియర్ మేట్లు కొణతం గోపిరెడ్డి,మామిడి అపర్ణ, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితర అధికారులు,గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కందిగడ్డ తండాలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ సమావేశం



**ఆలేరు ఆర్సీ, జనవరి 22(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కందిగడ్డ తండాలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ సమావేశం గుగులోతు రమేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు జూకంటి పౌల్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కోసం మంగళవారం జరిగిన గ్రామసభలో అధికారులు ప్రకటించిన అర్హుల జాబితా తప్పుల తడకగా ఉందని,పేదలకు అర్థం కాని విధంగా ఉందని గ్రామసభలు జరపాలని లేని యెడల ఆందోళన చేపడతామని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గతంలో రేషన్ కార్డులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే రావడం జరిగింది.ప్రజా పాలన దరఖాస్తులు ఆన్లైన్లో తీసుకోవడం లేదని విమర్శించారు. గ్రామంలో చాలా మంది గందరగోల పడుతున్నారని అయన తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయభరోసా కింద ఉపాధి కూలీలకు ఇచ్చే 12 వేల రూపాయలు అనేక షరతులు పెట్టి వాటిని కూడా పేదలకు దూరం చేస్తున్నారని విమర్శించారు. గ్రామసభలు పెట్టి అర్హులను ప్రకటిస్తానని చెప్పినా రాష్ట్ర ప్రభుత్వం కేవలం దరఖాస్తు చేసుకున్న వారిని మాత్రమే పేర్లు ప్రకటించి తూతూ మంత్రంగా గ్రామసభలు ముగుస్తున్నాయని వెలువడించారు.వెంటనే గ్రామ సభలను చేపట్టి జరగబోయే సభలను భాధ్యతయుతంగా నిర్వహించి అర్హులందరికీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కేతావత్ లక్ష్మి, మండల కమిటీ సభ్యురాలు మాలోత్ మధు, తేజ, సక్రి, మాలోతు విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి గిరి ప్రదక్షణలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత





**ఆలేరు ఆర్సీ, జనవరి 22(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిర్వహించిన యాదాద్రి గిరి ప్రదక్షణ మహోత్సవంలో పాల్గొని సహచర మాజీ ఎమ్మెల్యేలు,బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్,తాజామాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,పైళ్ళ శేఖర్ రెడ్డి, డాక్టర్ గాదరి కిషోర్ కుమార్,లింగయ్య,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణా రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్,బిఆర్ఎస్ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

# బోడగుట్ట తండాలో వైద్యశిబిరం



**కేసముద్రం,జనవరి 22, (తరంగాలు)**
మండలంలోని పీక్లాతండ శివారు బోడగుట్ట తండా ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఆర్.బి ఎస్ కె ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సంధ్భంగా వివిధ రకాల వైద్య పరీక్షలు చేశారు. పుట్టుకతో లోపాలు, పోషకాహార లోపాలు, పెరుగుదలలో లోపాలు, ట్రాన్స్ లైటీస్, సీజనల్ వ్యాధులపై పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారిని గుర్తించి పీహెచ్ సి కేసముద్రం మరియు డైక్ సెంటర్ మహబుబాబాద్ కి వైద్యం కోసం పంపించారు. ఈ శిబిరంలో వైద్యులు డాక్టర్లు కందుల శివరాం, డొంక సుభాషిణి ,ఫార్మ సిస్టు సునిల్, సిబ్బంది కె. సుమలత, హెచ్ఎం డి . వెంకట్రాం నర్సయ్య, టిచర్ గనె యాదగిరి, అంగన్ వాడీ టీచర్ గుగులోతు నీల,తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు జూపెల్లి నరేందర్ కుటుంబానికి 5000/-ల ఆర్థిక సహాయం అందచేసిన యెల్లంల సంజీవరెడ్డి



**ఆలేరు ఆర్సీ, జనవరి 22(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం అమ్మనబోల్ గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు బిల్డింగ్ పై పతంగి ఎగరవేస్తూ కిందపడి మరణించిన జూపెల్లి నరేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి 5000/-రూపాయల ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి . ఈ కార్యక్రమంలో అమ్మనబోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ,గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితను మర్యాద పూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు

**సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి**



**ఆలేరు ఆర్సీ, జనవరి 22(తరంగాలు):**
తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కుమార్తె ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో బిఆర్ఎస్ ఆత్మకూరు (ఎం) మండల మహిళా విభాగం అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను యాదగిరిగుట్టకు గిరి ప్రదక్షణంకు వచ్చిన సందర్భంగా బుధవారం రోజు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



**ఆలేరు ఆర్సీ, జనవరి 22(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి స్వాతి నక్షత్రం సందర్భంగా గిరి ప్రదక్షణలో పాల్గొనడానికి విచ్చేసిన, భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్.

# ఆరోగ్య కేంద్రాల్లో అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలి






**-జిల్లా వైద్య అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్**

**నల్గొండ ఆర్సి,డిసెంబర్ 22,తరంగాలు:**
ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని మందులను నిల్వ ఉంచి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఫార్మసిస్టులు చూడాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు.బుధవారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో జరిగిన వైద్యాధికారులకు, ఫార్మసిస్టులకు, నర్సింగ్ ఆఫీసర్లకు సంయుక్తంగా నిర్వహించిన ఈ ఔషది పై వర్క్ షాప్ నిర్వహించటం జరిగింది.ఆరోగ్య కేంద్రాలకు కేటాయించిన బడ్జెట్ అనుగుణంగా మందులు, సర్జికల్ మెటీరియల్స్ జిల్లా మందుల గోదాము నుండి పొందిన వారు వాటి నిర్వహణ,స్టాకులను, పిఎస్సి, యుపిఎస్సిల్లో మందుల నిల్వ గదుల్లో సక్రమంగా పొందుపరచుకోవాలని అన్నారు.అన్ని రకాల మందులను ప్రజలకు అందుబాటులో ఉంచి వారికి మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని దాన్ని మనం అమలు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వైద్య సేవల మౌలిక సదుపాయాల సంస్థ వారు ఏర్పరిచిన ఈ ఔషధీ ఆన్లైన్ వ్యవస్థ నుండి ప్రతిరోజు రోగుల మందుల వాడకం,మందుల నిలువ వివరాలు సక్రమంగా నిర్వహించటం వల్ల ప్రభుత్వానికి, ప్రభుత్వం సమకూర్చే మందులపై మన శాఖ జవాబుదారితనం పెరుగుతుందని అన్నారు.అలాగే ఈఔషది ప్రతిరోజు నిర్వహించడం వల్ల మందుల కాలపరిమితి,కాకముందే ఉపయోగించుకోవచ్చని మరియు ఎక్కువ నిల్వలు ఉన్న,సరిపడే మందులు లేకపోయినా ఈ ఔషధ ద్వారా ఇతర కేంద్రాల వద్ద లేదా సెంట్రల్ మెడికల్ స్టోర్ లో ఉన్న నిలువల ఆధారంగా మళ్లీ ఇండెంట్ పెట్టుకొని, మందులను తెచ్చుకొని సక్రమంగా వినియోగించుకోవాలని అన్నారు. అప్పుడే సక్రమంగా వినియోగం జరుగుతుందని తెలిపారు.ప్రతి ఆరోగ్య కేంద్రానికి ఎంతమంది ప్రతి రోజు వస్తున్న విషయం కూడా ఈ ఔషధీ ద్వారా ప్రభుత్వానికి తక్షణమే తెలుస్తుందని తెలిపారు.మందుల ఇన్డేంటింగ్ విధానం గురించి సవివరముగా వివరించారు. మా ఆఫీస్ స్టోర్ నుండి ప్రతి ఆరోగ్య కేంద్రంలోని మందుల వివరాలు తెలుసుకుని వారి దగ్గర లేని మందులను ఇతర ఆరోగ్య కేంద్రాల నుండి కానీ సెంట్రల్ మెడికల్ స్టోర్ నుండి గాని తక్షణమే తెచ్చుకోవాలని ఆదేశాలు ఇవ్వటం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం&హెచ్.ఓలు. డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ రవి, డాక్టర్ గీత వాణి, పి.ఓ.డి.టి డాక్టర్ కృష్ణకుమారి, ఎం సి హెచ్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అరుంధతి, ఫార్మసీ సూపర్వైజర్ ఆర్ వీరారెడ్డి, జిల్లా వైద్యాధికారులు, ఫార్మసిస్టులు, నర్సింగ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు నిరంతరం కొనసాగించాలి

**ప్రజా పాలన ప్రభుత్వా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి...**
**లంబాడి హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్..**



**మహబూబాబాద్ బ్యూరో జనవరి 22 (తరంగాలు)**
మున్సిపాలిటీ పరిధి పదో వార్డులో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సభలోఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ మానుకోట అతిపెద్ద గిరిజన జిల్లా. ఈ జిల్లాలో ఉన్నటువంటి నిరుపేద ప్రజలకు, అర్హులైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డు,పింఛన్లు విడతల వారీగా కాకుండా నిరంతర ప్రక్రియ కొనసాగించే విధంగా చూడాలని ఈ ప్రజా పరిపాలన సభ ద్వారా ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. గత ప్రభుత్వంలో 10 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క ఇల్లు,రేషన్ కార్డు ఇవ్వని చరిత్ర గత ప్రభుత్వానికి దక్కింది. అలాంటి విధానాన్ని కాకుండా ప్రజలకు అనుగుణంగా అర్హులైన పేదవారందరికీ వారు ఎప్పుడు కోరుకుంటారో అప్పుడు ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్, రేషన్ కార్డు, ఇచ్చే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, పదవ వార్డ్ కౌన్సిలర్ భూక్య శ్రీను నాయక్, కమిటీ సభ్యులు రాములు నాయక్, నరేష్ నాయక్, రవి నాయక్, బద్రు నాయక్ గుగులోతు వెంకన్న (వంశీ) నాయక్, రవి నాయక్, వీరు నాయక్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 22,(తరంగాలు) :**
మండలం లోని కునూర్ గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, నిర్వహించడం జరిగింది ఈ పశు వైద్య శిబిరంను డా..కాకుమాను శ్రీనాథ్ ఉప్పుగల్ పశువైద్యాధికారి హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ లింగనిర్ధారణ వీర్యముతో కృత్రిమ గర్భధారణ చేయించినచో ఆడ దూడలు మాత్రమే పుట్టుతాయని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది ఈ శిబిరంనకు వచ్చిన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ శిబిరంలో 66పశువులు రాగా 22ఎదుకు రాని 26 దూడలకు నట్టల నివారణ మందులు 5గెదేలకు కృత్రిమ గర్భధారణ 11గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు. శిబిరంలో గోపాలమిత్ర సూపర్వైజర్ ఎంపటి .రాజేశ్వర్ రావు, గోపాలమిత్రులుగుజ్జరి రాజు, చిలువేరు నగేష్,కత్తుల లచ్చయ్య , మొహమ్మద్ అయస్, జక్కుల రాజేష్, లునావత్ జగ్గుమల్, నమోజు రమణాచారి, ,గ్రామ పాడి రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## ప్రజాపాలనతో మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**మహబూబాబాద్ బ్యూరో జనవరి 22 (తరంగాలు)**
ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మరోసారి మోసం చేస్తున్నదని ప్రజా పాలన సభలు అంత బోగస్ పనికి మాలిన సభల కోసం కోట్ల రూపాయల ప్రజా ధనం వృధా చేస్తూ13 నెలలు గడిచినా రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి పని జరగడం లేదని నాటి సీఎం కేసిఆర్ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించిన గొప్ప నాయకుడు కొనియాడారు కానీ నేటి కాంగ్రెస్ పాలకులు పార్టీ ఆధారంగా పథకాలను రూపకల్పన చేస్తున్నారు.రేవంత్ రెడ్డి లాంటి మూర?పు ముఖ్యమంత్రిని ప్రజలు వదిలించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు.ఒక్క పథకాన్ని ఐనా సరిగ్గా అమలు పర్చవా రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు దరఖాస్తులు ఇవ్వడానికే సమయం సరిపోవడం లేదు.బి ఆర్ ఎస్ నేతలు ప్రజా సమస్యలపై పోరాడితే అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని ప్రజా స్వామ్యన్ని కుని చేస్తున్న నీచపు కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రెస్ మీట్ లో మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నినేని వెంకన్న జేరిపోతుల వెంకన్న ఎడ్ల వేణు మాధవ్ పుచ్చకాయ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## లక్ష డప్పుల శబ్ధం కోసం... ఆత్మీయ సమావేశం

**మంద కృష్ణ మాదిగ**
**-న్యాయవాది కందుకూరి రజినీకాంత్ ల కలయిక**



**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**
హైదరాబాద్ లో ఎం ఆర్ పి ఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ, న్యాయవాది కందుకూరి రజినీకాంత్ సమావేశమయ్యారు. మూడు దశాబ్దాలుగా సాగిన ఎం ఆర్ పి ఎస్ ఉద్యమం సుప్రీం కోర్టు తీర్పు ద్వారా అనేక అడ్డంకులను దాటుకొని విజయాన్ని సాధించుకున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకొచ్చుకోవడం కోసం మాదిగ నేతలను, మేధావులను, ఉన్నత అధికారులను ఐక్యం చేయడంలో భాగంగా ఎం ఆర్ పి ఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ,న్యాయవాది కందుకూరి రజినీకాంత్ సమావేశం కావడం జరిగింది.మాదిగ జాతి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వేల గొంతులు లక్షల డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తన వంతు పాత్రను నిర్వహించాలని మంద కృష్ణ మాదిగ రజినీకాంత్ కు తెలియజేశారు.ఎస్సీ వర్గీకరణ డిమాండ్ న్యాయమైనదని,సామాజిక న్యాయం అన్ని కులాలకు దక్కడం కోసం వర్గీకరణ అమలులోకి రావాలని అందుకు తన వంతు పాత్రను నిర్వహిస్తామని తెలిపారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

-ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలి
-అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి
-సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా.శ్రీనివాసరావు డిమాండ్



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 22(తరంగాలు) ఖమ్మం :**
ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న వారందరికీ సొంత స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలి.స్థలం లేని వారికి ఇండ్ల స్థలం ఇచ్చి ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలి.రేషన్ కార్డు లేని వారందరికీ వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు అన్నారు. ఈరోజు ఖమ్మం 3 టౌన్ లో 30 డివిజన్లో వనజీవి రామయ్య పార్క్ దగ్గర 30 డివిజన్ వార్డు సభ నడిచింది.ఈ వార్డు సభలో పలు అంశాలపై వార్డు సభకు వచ్చిన అధికారులకు సమస్యలపై సిపిఎం 30 డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత సంవత్సరం జనవరి 6న కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వార్డులలో ప్రజా పాలన పెట్టి దరఖాస్తులను తీసుకోవడం జరిగింది.ప్రజలందరూ కూడా ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇందిరమ్మ స్థలాల కోసం రేషన్ కార్డుల కోసం పింఛన్ల కోసం దరఖాస్తులు పెట్టుకోవడం జరిగింది కానీ మళ్ళీ సంవత్సరం గడిచిన తర్వాత ప్రజాపాలన దరఖాస్తులు ప్రకారం ఇంటింటికి సర్వే నిర్వహించారు కానీ కేవలం సర్వే చేసిన లిస్టును మాత్రమే ప్రకటించారు.అర్హులు ఎవరన్నది ప్రకటించలేదు ఎంతమంది అన్నది ప్రకటించలేదు.ఇది స్పష్టంగా చెప్పలేదు అధికారులు. ఇదే ఫైనల్ లిస్ట్ కాదు మళ్ళీ సర్వే ఉంటుందని అధికారులు చెప్పి ప్రజల్ని గందరగోళానికి గురి అయ్యేటట్లు చేస్తున్నారు.కాబట్టి మళ్లీ ఈ రోజున ప్రకటించిన పేర్లలో పేర్లు రానీ వారి నుండి మళ్లీ ఈరోజు దరఖాస్తులు తీసుకున్నారు.ఈ దరఖాస్తులు ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు రేషన్ కార్డులో చేర్పులు మార్పులు వీటికి మాత్రమే దరఖాస్తులు తీసుకున్నారు కానీ కొత్త పెన్షన్ పెట్టుకోవడానికి దరఖాస్తులు తీసుకోలేదు చాలామంది ఒంటరి మహిళలు వితంతువులు వృద్ధాప్య మహిళలు పింఛన్ల కోసం ఎదురుచూస్తా ఉన్నారు. పింఛన్లు కూడా దరఖాస్తులో కాలం పెట్టి ఉంటే బాగుండేది ఇప్పటికైనా మున్సిపల్ కార్యాలయంలో పింఛన్ల కోసం మరియు ఉచిత విద్యుత్ కోసం గ్యాస్ కోసం దరఖాస్తులు చేసే విధంగా తీసుకునే విధంగా ఖమ్మం మున్సిపల్ నగర్ ఆఫీసులో కౌంటర్లను ఏర్పాటు చేయాలని అలాగే ప్రభుత్వం ఏదైతే వాగ్దానాలు చేసిందో 2000 నుండి పింఛన్లు 4000 పెంచుతామని చెప్పారు దానిమీద ప్రభుత్వానికి ఏమాత్రాన ఆసక్తి చూపడం లేదు. ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పారు దానిమీద కూడా ఏమీ చర్చించడం లేదు. రైతులకు రైతు భరోసా ఇస్తామని ప్రకటించారు అది ప్రకటించలేదు. వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పారు అది కూడా ప్రకటించలేదు. పట్టణ ప్రాంతాలలో కూడా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని పట్టణాలలో కూడా శివారు ప్రాంతాలలో చాలామంది పేదలు కూలీలు ఉన్నారు వాళ్ళకి ఈ పథకాన్ని వర్తింపజేసేటట్లు ప్రణాళికలు రూపొందించాలని కోరారు.అలాగే వరద బాధితులకు ఇంకా కొంతమందికి 16,500 సహాయం అందలేదని ఈ ప్రజా పాలనలో ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు.వరద బాధితుల సహాయాన్ని కూడా వాళ్ళ ఖాతాలలో వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు మెరుగు సత్యనారాయణ,సిపిఎం ఖమ్మం డివిజన్ నాయకులు షేక్ హిమామ్,సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ నాయకులు సారంగి పాపారావు,యర్రా నగేష్,పొదిల రాఘవయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన అర్హులను ఎంపిక చేసేందుకే మళ్ళీ గ్రామ సభలు

-మొదటి జాబితాలో పేర్లు రాని వారు ఈ సభల్లో నమోదు చేసుకోవచ్చు
-వాటి ఆధారంగా వెంటనే అర్హులను గుర్తించి పథకాలు ఇస్తాం
-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 22(తరంగాలు) ఖమ్మం :**
నేలకొండపల్లి :నిజమైన అర్హులను ఎంపిక చేసేందుకే మళ్ళీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహిస్తున్నామని తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం మోటపురం, కోరట్లగూడెం, కోనాయిగూడెం,పైనంపల్లి, అప్పలనర్సింహాపురం, కట్టుకాచారం, కొంగర, బుద్దరాం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి ప్రసంగించారు. గతంలో జరిగిన గ్రామ సభల్లో దరఖాస్తు ఇచ్చి ప్రస్తుతం ఈ నెల 26 నుంచి అమలు కాబోతున్న నాలుగు పథకాల జాబితాలో పేర్లు రాకపోతే ఎవరూ కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు.వారి కోసమే మళ్లీ ఈ గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.నాలుగు రోజులు పాటు విడతల వారీగా ఆయా గ్రామాల్లో జరిగే గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకునే వారిలో నిజమైన అర్హులు ఉంటే వారికి వెంటనే పథకాలను అందించడం జరుగుతుందన్నారు. రెచ్చగొట్టే మాటలను ఈ ప్రభుత్వం పట్టించుకోదని చిత్తశుద్ధితో పనిచేయడమే ఈ ప్రభుత్వానికి తెలుసన్నారు.అర్హులైన ప్రతి పేదవానికి ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండల గ్రామాల్లో ఇప్పటికే దాదాపుగా అన్ని రకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, మద్దినేని బేబి స్వర్ణ కుమారి,ఆర్డీవో నర్సింహారావు,స్పెషల్ ఆఫీసర్ రమేష్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తా

-రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్,డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల




**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 22(తరంగాలు)**
అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్,డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.బుధవారం పాల్వంచ మండలం పరిధిలోని పాయకారి యానంబైలు గ్రామంలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో కొత్వాల పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం,అభివృద్ధి కాంగ్రెస్ కే సాధ్యం అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ,మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం,గ్యాస్ సబ్సిడీ,200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ వంటి పథకాలు ప్రజలకు అందించిందన్నారు.ఇప్పుడు రేషన్ కార్డులు,అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ గృహాలు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలను గ్రామసభలు పెట్టి ఎంపిక చేస్తున్నదని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖాధికారి పి.శంభోశంకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,కాంగ్రెస్ నాయకులు కాపా శ్రీనివాసరావు,ఎస్ కె.షఫి,శెట్టిపల్లి తిరుపతయ్య, బండి నాగరాజు,ఉండేటి శాంతివర్ధన్,గంధం నర్సింహారావు,అజ్మీరా రమేష్, గంధం సతీష్, లక్ష్మణరావు,చిన్న రాములు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి

-ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్..



**తరంగాలు/సంగెం**
మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఏఐకేఎఫ్ మండల కమిటీ కన్వీనర్ గోనే రామచంద్ర ఆధ్వర్యంలో రైతులకు సరిపడా యూరియాను అందించాలని సొసైటీల ద్వారా రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలని వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు యూరియా కొరత లేకుండా చూడాలని నిరసన తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐకేఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్ మాట్లాడుతూ గత వారం రోజుల నుండి మండల మండలంలోని మొత్తం గ్రామాలలో యూరియా దొరకక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు ఇప్పుడు యాసంగి పొలాలు మొక్కజొన్నకు ముఖ్యంగా అవసరం ఉన్నందున రైతులకు యూరియా అవసరం కావున వ్యవసాయ అధికారులు వెను వెంటనే రైతులకు సరిపడే యూరియాను సొసైటీల ద్వారా ఫర్టిలైజర్ల షాప్ ద్వారా రైతులకు అందుబాటులో ఉంచాలని రైతులకు యూరియా వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండదని ఇప్పుడు పంటలకు ముఖ్యంగా యూరియా అవసరంగా వెన్ను వెంటనే యూరియాను సరఫరా చేస్తూ రైతులకు నష్టం లేకుండా వ్యవసాయ అధికారులు ఉండాలని ఈ సందర్భంగా తెలపడం జరిగింది.ఈ కార్యక్రమం రైతు శ్రీనివాస్ యర సంపతి జక్కా అశోక్ ఎర్ర రాజు జక్క మల్లయ్య సోమిరెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభల్లో అధికారులపై గ్రామస్తుల ఆగ్రహం...





**తొర్రూర్ జనవరి 22 తరంగాలు న్యూస్**
మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని ఆరవ వార్డులో జరిగిన గ్రామసభ రసభాసంగా మారింది. స్థానిక ప్రజలు మునిసిపల్ అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించి, తమ సమస్యలను ఎదుర్కొనేందుకు దృఢంగా నిలబడ్డారు.ప్రజలు ముఖ్యంగా ఇళ్లకు సంబంధించిన సమస్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి సర్వేలో అనేక లోపాలు ఉన్నాయని, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులను ప్రశ్నించిన ప్రజలు, సక్రమంగా సర్వే చేయకపోతే ఇళ్ల నిర్మాణాన్ని నిలిపివేయాలని హెచ్చరించారు.ప్రజల డిమాండ్లకు సమాధానం చెప్పలేకపోయిన మునిసిపల్ అధికారులు, చివరకు గ్రామసభ నుంచి వెళ్లిపోయారు. దీంతో ప్రజల్లో అసంతృప్తి మరింత పెరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ఇందిరమ్మ ఇళ్లపై రీ-సర్వే చేయించాలని, లేకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ప్రజల ప్రశ్నలకు సమాధానం ఇవ్వడంలో అధికారులు విఫలమవడం, ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేయడం గ్రామస్థుల అసహనాన్ని స్పష్టంగా చూపిస్తోంది.

# రోడ్డు సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు



**మహబూబాబాద్ బ్యూరో జనవరి 22 (తరంగాలు)**
రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని డి ఎఫ్ ఓ జంక్షన్ స్కూల్ ఆటో డ్రైవర్స్ మరియు విద్యార్థులకు వద్ద రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్కూల్ పిల్లలు ప్రయాణిస్తున్న ఆటోలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఓవర్ లోడ్ తో ప్రయాణిస్తే కేసులకు గురికావలసి వస్తుందని హెచ్చరించారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు..

# నిజాయితీతో,నిర్భయంగా వార్తలు రాయడంలో దిట్ట తరంగాలు పత్రిక



-ప్రతి అక్షరం సామాన్యుడి అస్త్రం నినాదంతో తరంగాలు దినపత్రిక విజయవంతంగా ప్రజల గొంతుకను వినిపిస్తుంది

-సమాజంలో మీడియా పాత్ర అత్యంత కీలకం

-ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న,కేంద్ర ఖాదీ చిన్న తరహా పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం

**వర్దన్నపేట,21జనవరి,తరంగాలు :** నిజాయితీతో,నిర్భయంగా వార్తలు రాయడంలో తరంగాలు పత్రిక దిట్ట అని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న,కేంద్ర ఖాదీ చిన్న తరహా పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు.బుధవారం హనుమకొండలోని ఈగ మల్లేశం నివాసంలో తరంగాలు దినపత్రిక ఎడిటర్ గడ్డం నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న,కేంద్ర ఖాదీ చిన్న తరహా పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ల చేతుల మీదుగా తరంగాలు జాతీయ తెలుగు దినపత్రిక నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతి అక్షరం సామాన్యుడి అస్త్రం నినాదంతో తరంగాలు దినపత్రిక విజయవంతంగా ప్రజల గొంతుకను వినిపిస్తుందని అన్నారు.నిత్యం ప్రజా సమస్యలు ప్రభుత్వానికి చేరవేస్తూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ..ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా వార్తలు రాస్తూ ప్రజల మన్ననలు పొందుతూ అనతి కాలంలోనే అన్ని వర్గాల్లో మంచి పేరు తెచ్చుకుంది.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ తరంగాలు దినపత్రిక వార్తలను ఎప్పటికప్పుడు చేరవేస్తూ ప్రజా సమస్యలు వెలికి తీస్తూ సమస్యల పరిష్కారం కోసం పని చేస్తుందన్నారు.ఈ పత్రిక భవిష్యత్ లో వినూత్న రీతిలో వార్తా కథనాలు రాసి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో క్రాంతిజ్యోతి తెలుగు దినపత్రిక ఎడిటర్ ఐత



ప్రవీణ్ కుమార్,వాస్తవం దినపత్రిక వర్దన్నపేట ఆర్సీ ఇంచార్జి సట్ల అనిల్,బీసీ నాయకులు మాజీ కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్,కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్,ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు పిల్లి సుధాకర్,నాయకులు సంపత్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాలకు 8 వేల విలువైన టేబుల్ లను అందజేసిన రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్

**తరంగాలు జనవరి 22 చెన్నారావుపేట** చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోనిప్రాథమిక పాఠశాల ఉప్పరపల్లి లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరుపాటి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ వారి సౌజన్యంతో పాఠశాలకు 8000 విలువ గలిగిన నాలుగు టేబుల్ పాఠశాలకు అందించడం జరిగినది. పాఠశాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రోటరీ క్లబ్ వరంగల్ కార్యదర్శి గంట వేణుగోపాల్ మరియు ఉపాధ్యక్షులు అనంతుల కుమారస్వామి మాట్లాడుతూ ఇక్కడ పిల్లలు చాలా చురుకుగా ఉన్నారని, ఆహ్లాదకరమైన వాతావరణం ఉందని మరియు విద్యార్థుల సంఖ్య కూడా ఎక్కువగా ఉందని ,కానీ రూముల కొరతతో ఇబ్బంది పడుతున్నారు అని తెలిపారు. భవిష్యత్తులో మీ పాఠశాలకు అభివృద్ధికి మా సహాయము ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు. హెడ్మాస్టరు మరియు ఉపాధ్యాయుల కృషి ,పట్టుదల









బాగా ఉండటం వల్లే విద్యార్థుల సంఖ్య నిలకడగా ఉందని మరియు దాతలు కూడా పాఠశాలకు ఎక్కువగా వసతులు కల్పిస్తున్నారని కొనియాడారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ నిరంతరం సమాజసేవలోపాల్గొంటుందని, ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాలకు నాలుగు టేబుల్లను బహూకరించినందుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు పాఠశాల పక్షాన తెలియశారు. ఈకార్యక్రమంలో అతిథులుగా ఉప్పరపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ పిజిహెచ్ఎం జయ, కోనాపురం పీఎస్ హెడ్మాస్టర్ శ్రీనివాస్ , భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు బాలాజీ రావు ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మంచాల రమేష్ , వలుగుల వేద ప్రకాష్ , రాయబరపు ఓం ప్రకాష్ , మారం సంధ్య ,దొమ్మాటి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## సెల్ టవర్ ఎక్కి హల్ చల్ చేసిన పంచాయతీ కార్మికుడు



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 22(తరంగాలు) ఖమ్మం :** చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో సెల్ టవర్ ఎక్కిన పంచాయతీ కార్మికుడు పామర్తి శ్రీను హల్చల్ చేశాడు.తనకు న్యాయం చేయాలంటూ పామర్తి శ్రీను ఆవేదన వ్యక్తం చేశాడు.గతంలో తనకు (పామర్తి లక్ష్మి/వైఫ్ ఆఫ్ శ్రీనివాసరావు) పేరుతో ఇందిరమ్మ ఇల్లు2008లో ముంజూరైతే వేరే వారు ఇల్లు కట్టుకున్నారు. నిజనిర్ధారణ చేయాలంటూ అధికారులను శ్రీను కోరాడు. కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు అదే పేరుతో గల పామర్తి శ్రీనివాసరావు వైఫ్/ఆఫ్ కళావతి ఆధార్ కార్డును చూపి నఖీలి ధ్రువపత్రాలు చూపి తన పేరు మీద ఇల్లు మంజూరు చేసుకున్నారు.ఇప్పుడు తనకు ఇళ్ళు లేక ప్రజాపాలన లో ఇందిరమ్మ ఇంటి కోసం అప్లై చేస్తే అధికారులు రిజెక్ట్ చేశారు.తన సమస్యను ఎవరూ పట్టించుకోవడం లేదంటూ సెల్ టవర్ ఎక్కిన పామర్తి శ్రీను తనకు న్యాయం జరగాలంటూ లేని ఎడల మాకు చావే శరణ్యమని అంటున్నాడు. అధికారులు కలుగజేసుకొని తనకు న్యాయం చేయాలని కోరాడు.

# పేదలకు న్యాయం జరిగే వరకూ పోరాటం

**-అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయాలి**
**-లేనిపక్షంలో ఆమరణ దీక్షకైనా సిద్ధం**
**-ఎంసిపిఐ మండల కన్వీనర్ మద్రిపల్లి మొగిలి**



**కేసముద్రం,జనవరి 22, (తరంగాలు)**
కేసముద్రం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గ్రామసభల్లో అర్హులైన వారందరికీ పథకాలను అమలు చేయాలని ఎంసిపిఐ మండల కన్వీనర్ మద్రిపల్లి మొగిలి డిమాండ్ చేశారు. కేసముద్రం ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఈ మేరకు పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసముద్రం మండలంలోని వివిధ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా', 'ఇందిరమ్మ ఇళ్లు' పథకాల్లో అర్హులైన వారి పేర్లు అని చెబుతూ వెల్లడిస్తున్నారని అన్నారు. అయితే ఈ జాబితాలో అనర్హులు చాలామంది ఉన్నారని అరపించారు. గ్రామసభల్లో గ్రామపంచాయతీ కార్యదర్శులు వెల్లడించిన జాబితాలో గ్రామంలో అనేక మంది అర్హులు పేర్లు రాలేదని ఆరోపించారు.గ్రామాల్లో అనేక మంది ఉపాధి హామీ కూలీ పనిచేసుకుంటూ నిరుపేదలుగా ఉండి, గుంట వ్యవసాయ భూమి లేకుండా 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకానికి పూర్తిగా అర్హత కలిగి ఉన్నారని అన్నారు. ఇలా పూర్తి అర్హత కలిగి ఉన్న వీరి పేర్లు గ్రామసభల్లో చదివిన జాబితాల్లో లేవని తెలిపారు. గ్రామాల్లోని నిరుపేదలైన అనేక మందికి సొంత ఇల్లు లేదు. నిత్యం కూలీ పనులు చేసుకుంటూ అద్దె ఇళ్లలో రేకుల షెడ్లలో నివాసం ఉంటున్నారని తెలిపారు మ. వీరందరూ 'ఇందిరమ్మ ఇల్లు' పొందేందుకు పూర్తి అర్హత కలిగి ఉన్నారని తెలిపారు. ఇలాంటి అర్హత కలిగిన వారి పేర్లు గ్రామసభల్లో చదివిన ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో లేవని ఆరోపించారు. ప్రభుత్వం చొరవ చూపి మండలంలో ప్రత్యేకంగా సర్వే నిర్వహించి అర్హులైన వారిని గుర్తించి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపిక చేయాలని కోరారు. ప్రభుత్వం అలా చేయనిపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్షకు కూడా వెనకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాటోత్ బిచ్చ నాయక్, బొల్లోజు సత్యనారాయణ, దయ్యాల కుమారస్వామి, జి.రవీనా, రాంజీ, ఉల్లి ప్రతాప్, నరేష్, గుండెల కుమార్, ఉల్లి లక్ష్మణ్ పాల్గొన్నారు.

# కూసుమంచి గ్రామ సభలో గ్రామస్తుల నిరసన



**-రెండవ రోజు బాహా బాహి గ్రామ సభలు..అదికారులను నీలదీసిన గ్రామస్తులు.**



**పాలేరు ఆర్సీ. 21జనవరి(తరంగాలు).**
పాలేరు నియోజకవర్గంలోని ప్రజా పాలన-గ్రామసబలలో గ్రామ సభ నిర్వహించిన అధికారులు. అర్హులను పూర్తి స్థాయిలో గుర్తించలేదాని, అనర్హులను అర్హుల జాబితాలో చేర్చారంటూ నిరసన. నిరసన నడుమ గ్రామ సభను మద్యలోనే నిలిపివేసే ప్రయత్నం చేసిన అధికారులు.గ్రామ సభ నుంచి బయటకు వెళ్లేందుకు ప్రయత్నించిన, ఎం పి డి ఓ తో సహ గ్రామ సభకు వచ్చిన అధికారులు.అధికారులను బయటకు వెళ్లకుండా అడ్డుకున్న గ్రామస్తులు. నిరసనల నడుమ గ్రామ సభను కొనసాగించేందుకు ప్రయత్నిస్తున్న అధికారులు.కూసుమంచి మండల పరిధిలోని గట్టుసింగారం, తురకగూడెం, నరసింహుల గూడెం, గైగొళ్ళపల్లి, గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామసభను గ్రామస్తులు అడ్డుకున్నారు. ప్రభుత్వం నాలుగు పథకాల అమల్లో భాగంగా లబ్ధిదారులను ఎంపిక చేశారు.వాటిలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు కాకుండా అనర్హుల లిస్టు బయటకు రావడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతు ఆత్మీయ భరోసాలో భూములు ఉన్నవారి పేర్లు వచ్చాయని,అన్ని అర్హతలు ఉన్న లబ్ధిదారుల జాబితా రాలేదని గ్రామస్తులు వాపోయారు.ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో కూడా గతంలో ఇల్లు,భూములు, ఆర్థికంగా ఉన్నావారి పేర్లే వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఒక వర్గానికి సంబంధించిన లబ్ధిదారుల లిస్టు వచ్చిందని,వాటిని పరిశీలించి అధికారులు అర్హులైన జాబితాను తయారు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం సరైనది కాదు అని,ప్రభుత్వ అధికారులు పారదర్శకంగా అర్హులను గుర్తించి ఇండ్లను కేటాయించాలని గ్రామస్తులు అధికారులు కోరారు.తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో కాంగ్రెస్ పార్టీలోని ఒక గ్రూపు వారినే ఎంపిక జరిగిందని, లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా లేదని ఇదే పరిస్థితి మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో నెలకొందని కాంగ్రెస్ పార్టీ నాయకులే బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.ఇకనైనా పార్టీ పెద్దలు కలగజేసుకొని పార్టీ ప్రతిష్టకు భంగం వాటిల్లకుండా ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలలో నిజమైన లబ్ధిదారులకే అందేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# మిర్చి పంటను రైతు ప్రదక్షిణ క్షేత్రంలో సందర్శన



**తరంగాలు జనవరి 22 నెక్కొండ**
నెక్కొండ మండలం వెంకట్ నాయక్ తండ గ్రామంలో ధరావత్ నాగేష్ అనే రైతుకు సంబంధించిన రెండెకరాల భూమిలో మిర్చి పంటలో రైతు ప్రదక్షణ క్షేత్రం నిర్వహించడం జరిగింది, బుధవారం 80 పైగా రైతులు ఇతర గ్రామాల నుండి వెంకట్ నాయక్ తండాలో ధరావత్ నాగేష్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు ఈ సందర్భంగా నాగేష్ మాట్లాడుతూ త్రిమూర్తి ప్లాంట్ సైన్సెస్ కంపెనీ సీడ్స్ ద్వారా తక్కువ పెట్టుబడి తో ఎక్కువ రాబడులు వస్తాయని తెలియజేయడం జరిగింది, మరియు త్రిమూర్తి ప్లాంట్స్ సెన్సెస్ హైబ్రిడ్ మిరప రకం టి.యం.పీ. హెచ్. 416 వేసి అధిక లాభం పొందచ్చని తెలియజేశారు, అనంతరం కంపెనీ జి .యం. నసారా రెడ్డి గారు త్రిమూర్తి ప్లాన్ సైన్సెస్ ఎప్పుడు రైతులకు వాతావరణ పరిస్థితులను తట్టుకునే విధంగా మంచి విత్తనాలను అందజేస్తుందని తెలిపారు, అలాగే ఈ కార్యక్రమంలో నెక్కొండ హరి ట్రేడర్స్ ధర్మాగారు, మహబూబాబాద్ శ్రీ రామకృష్ణ ఫర్టిలైజర్ రాహుల్ గారు, వరంగల్ శ్రీ నాగార్జున అగ్రో ఏజెన్సీస్ కోదాటి వెంగళరావు గారు పాల్గొనడం జరిగింది, వీరు రైతులతో వాతావరణానికి అనుగుణంగ మిర్చి పంటను పరిరక్షించుకోవాలని సలహాలను ఇవ్వడం జరిగింది, అలాగే మంచి దిగుబడి కోసం త్రిమూర్తి ప్లాంట్ సెన్సెస్ వారి విత్తనాలను వాడాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వరంగల్ సేల్స్ ఆఫీసర్ శ్యామ్ నర్సంపేట ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు గారు పాల్గొని రైతులను త్రిమూర్తి ప్లాంట్స్ విత్తనాలు వాడటం మంచిదని అవగాహన కల్పించారు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్నీ పరామర్శించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్.

**-50 కేజీల బియ్యాన్ని పంపిణి చేసిన కాంగ్రెస్ నాయకులు**



**తరంగాలు జనవరి 22 చెన్నారావుపేట**
మృతుని కుటుంబాన్నీ కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ పరామర్శించారు..మండలంలోని అక్కల్ చెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త ముత్యం రాజయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేసి ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు.. అనంతరం వారి కుటుంబ సభ్యులనిపరామర్శించారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశెరు రాజేందర్ మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్ బోనగిరి సారయ్య బోనగిరి స్వామి బాధవత్ వీరు నాయక్ భూక్య సురేష్ ముత్యం భద్రయ్య పెద్దమ్మల రాజేందర్ ఈర్ల శ్రీను ఇస్లావత్ స్వామి ఆకుల అశోక్ కక్కేర్ల మధు బోనగిరి నర్సయ్య షేక్ కయాజ్ తేజవత్ శివ ఒంటరి బాబు ఇస్లావత్ వీరు భిక్షపతి ఒంటరి అశోక్ కరెడ్ల శివ ఇస్లావత్ రాంచంద్రు గొడిశాల రాజు పడిదం రాకేష్ బాధవత్ సురేష్ తేజవత్ రాజు తేజవత్ స్వామి నాయిని రమేష్ తదితరులు పాల్గొన్నారు..

# నూతన గ్రామపంచాయతి భవనంకు శంకుస్థాపన





**మహబూబాబాద్ బ్యూరో జనవరి 22 (తరంగాలు)**
గూడూరు మండల కేంద్రంలో వెంగంపేట గ్రామంలో నూతన గ్రామపంచాయతి భవన శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డా "భూక్యా మురళి నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించే విధంగా కృషి చేయాలని అన్నారు.పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనే విధంగా కార్యకర్తల ప్రోత్సహించాలని,పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి తగిన గుర్తింపు ఉంటుందని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అందరూ సమన్వయంతో పని చేసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మార్కెట్ వైస్ చైర్మన్, మండల ముఖ్య నాయకులు, యూత్ అధ్యక్షులు,గ్రామ అధ్యక్షులు, అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

**కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించిన మహబూబాబాద్ శాసన సభ్యులు డా.భూక్యా మురళీ నాయక్.**



**మహబూబాబాద్ బ్యూరో జనవరి 22 (తరంగాలు)**
ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబాబాద్ మండలం, ముడుపుగల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, యువకులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ప్రజా పాలన, సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై 20 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలోకి స్వచ్ఛందంగా చేరుతున్న సందర్భంగా వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించిన మహబూబాబాద్ శాసన సభ్యులు డా.భూక్యా మురళీ నాయక్ ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మిట్టకంటి రాంరెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షులు ఉపేందర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగన్న,మిట్టకంటి నరేష్,హేమంత్,గ్రామ నాయకులు, కార్యకర్తలు,పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గోన్నారు.

## ఎమ్మార్వో ఫణి కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నల్గొండ సమ్మయ్య





**తరంగాలు జనవరి 22 చెన్నారావుపేట**
వరంగల్ జిల్లా చెన్నరావుపేట మండలం తహసిల్దార్ ఫణి కుమార్ జన్మదిన సందర్భంగా వారిచే తహసిల్దార్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కార్యాలయం ఆవరణలో నేరేడు పండ్ల మొక్క నాటడం జరిగింది. ప్రణికుమార్ మాట్లాడుతూ ఇంటి ఆవరణలో ప్రజలు మొక్కలు నాటుకోవాలి నాటడం వలన స్వచ్ఛమైన గాలి నా అధిక వానలు కురవడం జరుగుతుందని తెలిపారు నల్గొండ సమ్మయ్య మాట్లాడుతూ ఫణి కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు స్టాఫ్ కూడా పాల్గొనడం జరిగింది.

## నేలకొరిగిన జర్నలిస్ట్ మిత్రుడు రంజాన్

**-నాతోటి మిత్రులందరికీ నమస్కారం,ఇక సెలవు**




**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 22(తరంగాలు) ఖమ్మం :** మరొక జర్నలిస్టు మిత్రుడు నేలకొరిగిన ఘటన ఖమ్మం జిల్లాలో జరిగింది. ఖమ్మం జిల్లా,కామేపల్లి మండలం, ముచ్చర్ల గ్రామానికి చెందిన ఎస్.కె రంజాన్ కొన్ని సంవత్సరాలుగా జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతున్నాడు. నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజల గుండెల్లో మంచి స్థానాన్ని సంపాదించుకున్న ఎస్ కె.రంజాన్ నెలకొరిగాడు. గత కొద్ది నెలల నుండి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రంజాన్ కు డయాలసిస్ చేస్తున్నారు. అనుకోని రీతిగా బుధవారం 22వ తారీకు తాను మరణించారు.రంజాన్ మరణం జర్నలిస్టు మిత్రులకు తీరని లోటు. రంజాన్ ఆత్మకు శాంతి చేకూరాలని, తన కుటుంబానికి ఓదార్పు కలగాలని కోరుకుంటున్నాము.ఖమ్మం జిల్లా జర్నలిస్టు మిత్రులు

## కాంగ్రెస్ నాయకుల ఒత్తిడికి అధికారులు తలంచొద్దు.!

**-ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం.!!**

**-బిఆర్ఎస్ నాయకులు . వీరబాబు. టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాషిపోయిన వీరన్న.**





**పాలేరు ఆర్సీ 22 జనవరి (తరంగాలు)** ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించడం కొరకు సోమవారం నుండి నిర్వహిస్తున్న గ్రామసభలలో ప్రభుత్వంతో పటు అధికారులకు కూడా తీవ్ర వ్యతిరేకత వస్తుంది. ప్రభుత్వ పథకాలు కేవలం కాంగ్రెస్ నాయకులకే అందుతున్నాయని, ప్రజలు తీవ్ర ఆందోళనలు చేస్తున్నారు. ఏ పథకంలో చూసిన కాంగ్రెస్ నాయకుల పేర్లు ఉంటున్నాయని, ఒక్కో గ్రామంలో ఒక్కో కుటుంబానికి ఇద్దరికీ పథకాలు వర్తించే విధంగా వారిని అర్హుల జాబితాలో చేర్చారని ఆందోళనకు దిగుతున్నారు. బుధవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో తాహసిల్దార్ పీవీ రామకృష్ణ సమక్షంలో నిర్వహించిన గ్రామ సభలో. బి ఆర్ ఎస్ నాయకులు కొమ్ము వీరబాబు అధికారులను నిలదీశారు. కాంగ్రెస్ నాయకుల ఒత్తిడికి అధికారులు తలంచొదని, ప్రభుత్వ పథకాలు అర్హులైన పేద ప్రజలకు అందే విధంగా అధికారులు కృషి చేయాలని, ఇప్పటికే ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనే ప్రచారం జరుగుతుందని, ఈ ప్రచారాలను ప్రజల నుండి వేరు చేయాలంటే ప్రభుత్వ పథకాలు అర్హులైన పేద ప్రజలకే అందాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు ఉపేందర్, చిర్ర చిరంజీవి, కొమ్ము రాము, తదితరుల పాల్గొన్నారు.

## నాన్నతో కలిసి నా చిన్నతనంలో చేలపలు తొక్కేది

**-ఉండేది హైదరాబాద్ లో,పుట్టి పెరిగింది నారాయణపురంలోనే**

**-మహిళా కూలీలతో మంత్రి పొంగులేటి**



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 28(తరంగాలు) ఖమ్మం :** నేలకొండపల్లి : నాకు వ్యవసాయం చేయడం వచ్చు,వ్యవసాయం పై నాకు చాలా అవగాహన ఉంది.నాన్న బతికున్నప్పుడు తో కలిసి నా చిన్నతనంలో పొలంలో చేలపలు తొక్కేది,ఉండేది మాత్రమే హైదరాబాద్ నేను పుట్టి పెరిగింది కల్లూరు మండలం నారాయణపురంలోనేనని తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.నేలకొండపల్లి మండల పర్యటనలో భాగంగా కొంగర సమీపంలోని పొలాల వద్ద పని చేస్తున్న మహిళా కూలీలను చూసి కాన్వాయ్ ఆపారు.వారి వద్దకు వెళ్లి అక్కా చెల్లి అంటూ వారితో సరదాగ కాసేపు ముచ్చటించారు.ఈ నెల 26వ తేదీ నుంచి అమలు కాబోతున్న పథకాల గురించి వారికి వివరించారు.ఆ పథకాల జాబితాలో పేర్లు రాని వారు ప్రస్తుతం జరుగుతున్న గ్రామ సభల్లో పేర్లు నమోదు చేసుకుంటే పరిశీలించి ఆ పథకాలను అందిస్తానని హామీ ఇచ్చారు.త్వరలోనే పెన్షన్లు కూడా ఇస్తామని వారితో చెప్పారు.అక్క చెల్లమ్మలందరూ గాజులు వేయించుకోండని చెబుతూ కొంత నగదు అందజేశారు.

## కొత్తగూడెంలో విమానయానం ఆశలకు రెక్కలు

**-ఎంపీ రఘురాం రెడ్డి చొరవతో విమానాశ్రయం**

**-ప్రత్యేక సర్వేకు రానున్న ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) బృందం**



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 22(తరంగాలు)** ఖమ్మం: ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి.. చొరవ,ప్రత్యేక శ్రద్ధతో కొత్తగూడెం ఎయిర్ పోర్ట్ఏర్పాటు కల సాకారం కాబోతోంది.పారిశ్రామిక కేంద్రమైన కొత్తగూడెంలో సుదీర్ఘకాల ఆకాంక్ష నెరవేరబోతోంది.ఇక్కడ గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు అవసరం,ఆవశ్యకతను ఎంపీ పలుమార్లు వెల్లడించారు.గతేడాది జూలైలోనే లోక్ సభ లో 377 నిబంధన కింద ఈ అంశాన్ని లేవనెత్తారు.దీనికి కేంద్ర విమానయాన శాఖ మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ.. సానుకూలంగా లిఖితపూర్వక సమాధానమిచ్చారు.ఆ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎంపీల బృందంతో కేంద్ర మంత్రిని కలిశారు.ఇక్కడ ఎయిర్ పోర్ట్ నిర్మిస్తే..ఆంధ్ర,చత్తీస్ ఘడ్,ఒడిశా రాష్ట్రాలను అనుసంధానం చేస్తుందని,దక్షిణ అయోధ్య భద్రాచలం ఉందని, సింగరేణి తో సహా ప్రఖ్యాత పరిశ్రమలు ఉన్నాయని అన్నారు.కొత్తగూడెంలో వెయ్యి ఎకరాలు అందుబాటులో ఉన్నాయని,భౌగోళిక, సామాజిక అంశాలు కలిసి వస్తాయని వివరించారు. ఎంపీ కేంద్రం దృష్టికి తీసుకెళ్లిన సూచనలతో కదిలొస్తున్న ఏఏఐ బృందం దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం పుణ్యక్షేత్రం సందర్శన సులభమై..టెంపుల్, ఎకో టూరిజం పెరుగుతాయని ఎంపీ గతంలో తెలిపారు.సింగరేణి ప్రధాన కార్యాలయం కొత్తగూడెంలో ఉందని, ఇంకా ప్రతిష్టాత్మక కే టి పి ఎస్,స్పాంజ్ ఐరన్, నవభారత్,హెవీ వాటర్ ప్లాంట్, ఐటీసీ పేపర్ బోర్డు.. ఇలా ప్రఖ్యాత పరిశ్రమలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్నాయని వివరించారు. గతంలో కేంద్ర మంత్రిగా ఉన్న రేణుక చౌదరి కొంత చొరవ చూపగా ఇప్పుడు ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి పలుమార్లు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కదలిక తీసుకొచ్చారు.ఈ క్రమంలో గురువారం ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) నుంచి ప్రత్యేక బృందం కొత్తగూడెం వస్తుండడంతో..స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## 25న శతాబ్ది ఉత్సవ బహిరంగ సభను జయప్రదం చేయండి

**-సెప్టెంబర్ -17 స్ఫూర్తి చిన్నోహం**

**-మానుకోట ను ఎరుపు ఎక్కిద్దాం కదలిరండి సిపిఐ శ్రేణులకు పిలిపు**

**-సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారధి**



**తొర్రూర్ జనవరి 22 తరంగాలు న్యూస్** తొర్రూరు పట్టణ కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటుచేసిన సిపిఐ మండల ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారధి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు లు మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ పోరాట నేత కామ్రేడ్ తీగల సత్యనారాయణ రావు మాజీ ఎమ్మెల్యే విగ్రహావిష్కరణ సిపిఐ ఆఫీస్ జంక్షన్ మూడు కోట్ల సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుంది ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు, మహబూబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయక్, ఎంపీ బలరాం నాయక్ విచ్చేస్తున్నారు అమరజీవి వీర తెలంగాణ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ తీగల సత్యనారాయణ రావు గారు వరంగల్ జిల్లా మహబూబాద్ తాలూకా లో జన్మించి ఉస్మానియా యూనివర్సిటీలో నాగపూర్ యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసించి ఎల్.ఎల్.బి పట్టా పొందారు మహబూబాద్ తాలూకా కేంద్రానికి విచ్చేసి న్యాయవాది వృత్తిని చేపట్టి ఆనాటి భూస్వాములు పేదరైతుల్ని ఇబ్బందులకు గురి చేసే వారు భూమిని ఆక్రమిస్తున్న రుణంలో వారి పక్షాన నిలబడి ఉచితంగా కేసులు వాదించి న్యాయం చేస్తూ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం తాలూకా ఆర్గనైజర్ గా పని చేస్తూ మహబూబాద్ తాలూకాలో భూస్వాములకు వ్యతిరేకంగా నిలబడి రావి నారాయణరెడ్డి ముద్దు మోహిని బద్దం ఎల్లారెడ్డి పిలుపు పిలుపునందుకొని సెప్టెంబర్ 11న ఈ తాలూకా దళాలను నిర్మించి భూసాములను రజాకాలను తరిమి కొట్టడంలో కీలకపాత్ర పోషించారు సుమారు ఐదేళ్ల అజ్ఞాతవాసం గడిపి 50 దొమ్మి కేసులు 30 అత్య కేసులు ఇలాంటి ఎదుర్కొని మహానేత తీగల ఒక సందర్భంలో తీగల దళంపై రజాకారులు తుపాకులతో దాడి చేయగా వారి నిలువరించడం కోసం స్టేగన్ తో వారిపై కాల్పులు జరిపారు దళాన్ని రక్షించే సమయంలో గుండెల్లో బుల్లెట్టు దూసుకుపోగా తీవ్రమైన గాయాలతో తప్పించుకొని చికిత్స అనంతరం మళ్లీ సాయుధ పోరాటం దళంతో అడుగులోకి వెళ్లిన ధీరుడు తర్వాత ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శిగా సేవలందించి బలమైన పార్టీ నిర్మించి తొలిగా ఏర్పడిన మహబూబాద్ శాసనసభకు 1967 లో తొలి ఎమ్మెల్యేగా ) గెలిచి భూ పంపిణీ కోసం మౌలిక వసతులు కల్పన కోసం ముక్కిడిగా డివిజన్లో మంచినీటి సమస్య తీవ్రత ఉన్న సందర్భంలో మన్నేరు వాగు నీటిని మగవారు పట్టణ ప్రజలకు అందించడం ఫిల్టర్ బెడ్ ను నిర్మించారు అలా పార్టీ నిర్మాణం కోసం పాటుపడ్డారు మహబూబాబాద్ ప్రజలకు సేవలందించిన మహానేత విగ్రహావిష్కరణ బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని వారు కోరారుఈ కార్యక్రమం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓమ బిక్షపతి, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శి పేరబోయిన కిరణ్ కుమార్,బూరుగు యాదగిరి, మందపురి శ్యామ్, ముద్రబోయిన వెంకన్న, గణపురం లక్ష్మణ్, గూడేలి ఎల్లయ్య, సైరెట్ నరసింహారెడ్డి, యాకయ్య, చంద్రయ్య, మల్లయ్య, వెంకన్న, సైదులు, అనీలు,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ముగిసిన పోలీస్ వార్షిక క్రీడలు





**-ఓవరాల్ చాంపియన్ గా సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ జట్టు**

**-వ్యక్తిగత విభాగంలో పురుష,మహిళ కానిస్టేబుళ్లు (సి ఏ ఆర్)**

**-విజేతలకు బహుమతుల ప్రదానం చేసిన పోలీస్ కమిషనర్**

**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 22(తరంగాలు)** ఖమ్మం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన పోలీస్ వార్షిక గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ - 2025 మంగళవారం సాయంత్రం ఘనంగా ముగిసింది.మూడు రోజుల పాటు నిర్వహించిన క్రీడా పోటీల్లో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.ముగింపు వేడుకలకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఫైనల్ మ్యాచ్ 100 మీటర్ల పరుగు పందెం, వైరా వర్సెస్ ఖమ్మం రూరల్ డివిజన్ల టాగ్ ఆఫ్ వార్ పోటీలను ఆసక్తిగా తిలకించారు.టాగ్ ఆఫ్ వార్ ఫైనల్ లో ఖమ్మం రూరల్ విజయం సాధించారు. అనంతరం ఖమ్మం టౌన్,ఖమ్మం రూరల్,వైరా, కల్లూరు, డివిజన్లు,ఆర్మ్ డ్ రిజర్వ్,ట్రాఫిక్ నుంచి పాల్గొన్న పోలీసు క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం స్పోర్ట్స్ మీట్ కు ప్రతీకగా సూచించే పోలీస్ క్రీడ పతకాన్ని పోలీస్ కమిషనర్ కి క్రీడాకారులు అందించారు.పోలీస్ స్పోర్ట్స్ మీట్లో వ్యక్తిగత చాంపియన్ గా సిఏఆర్ కానిస్టేబుల్ బి.గణేష్,మహిళ కానిస్టేబుల్ ఎల్.భావాని నిలిచారు.ఓవరాల్ చాంపియన్ గా సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ జట్టు నిలిచింది.స్పోర్ట్స్ మీట్లో విజేతలుగా నిలిచిన విజేతలకు, జట్లకు ట్రోఫీలు, మెడల్స్,మెమెంటోలు అందజేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... మారుతున్న పరిస్థితులలో పోలీసింగ్ అనేది చాలా సవాల్ తో కూడినదని అలాంటి చాలెంజ్ లను సమర్థవంతంగా ఎదుర్కోనిప్రజలకు మెరుగైన సేవలు అందిచాలంటే శారీరక ఆరోగ్యం,మానసిక దృఢత్వం కలిగి వుండటం పోలీసు సిబ్బందికి చాలా కీలకమని అన్నారు.పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025 పండుగ వాతావరణంలో కొనసాగిందని, పోలీసులకు మానసిక ఒత్తిడిని తగ్గించి వారిలో క్రీడా స్ఫూర్తిని కల్పించేందుకు స్పోర్ట్స్ మీట్ ను నిర్వహించినట్లు తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బందిఉత్సాహంగా పోటీల్లో పాల్గొని,తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారని అన్నారు.క్రీడలు విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన పోలీసు అధికారులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లు, పోలీసు అధికారులను అభినందించారు.ఈ క్రీడల్లో కబడ్డీ, వాలీబాల్,టగఫ్ వార్,క్రికెట్, షటిల్ బాట్మింటన్, షాట్పుట్, డిస్కస్త్రో,హైజంప్, లాంగ్జింప్, రన్నింగ్ 100,200,400,800,1500, మీటర్ల, 4ఐ100 మీటర్స్ రిలే, 4ఐ400 మీటర్ల రిలే, తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించారు.మహిళా పోలీస్ లు కూడా ఎంతో ఉత్సాహంతో పాల్గొవడం జరిగింది. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు,ఏఆర్ అడిషనల్ డీసీపీలు కుమారస్వామి,విజయ బాబు,ట్రైనీ ఐపిఎస్ రుత్విక్ సాయి,ఏసీపీలు రమణమూర్తి,తిరుపతి రెడ్డి, రహెమాన్, సాంబరాజు, ఫణిందర్, రవి, ఫణిందర్,వేంకటేశ్,సర్వర్, నర్సయ్య,సుశీల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రోటరీ క్లబ్ తరపున మరిన్ని సేవలు అందిస్తాం





**-రోటరీ క్లబ్ వరంగల్ ప్రధాన కార్యదర్శి వేణు గోపాల్, ఉపాధ్యక్షులు అనంతుల కుమారస్వామి**

**-రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ**

**చెన్నారావుపేట,జనవరి 22, తరంగాలు:** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రోటరీ క్లబ్ తరపున మరిన్ని సేవలు అందిస్తామని రోటరీ క్లబ్ వరంగల్ ప్రధాన కార్యదర్శి వేణు గోపాల్, ఉపాధ్యక్షులు అనంతుల కుమారస్వామి అన్నారు.వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలలోని 38 మంది పదవ తరగతి విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ వారు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ అందజేశారు.ఈ సందర్భంగా హెచ్ఎం జయ మాట్లాడుతూ పదివేల విలువైన స్టడీ మెటీరియల్ ను అందజేసిన రోటరీ క్లబ్ సభ్యులసేవానిరతి ప్రశంసనీయమన్నారు. గత విద్యా సంవత్సరం కూడా ఉప్పరపల్లి హైస్కూల్ కు 25 సైకిల్ లను , ఒక లాప్ టాప్ ను, స్టడీ మెటీరియల్ ను రోటరీ క్లబ్ తరపున ఇచ్చారని కృతజ్ఞతలు తెలిపారు.ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల సంక్షేమం కొరకు రోటరీ క్లబ్ సభ్యులు తమ సొంత డబ్బులతో వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టడం హర్షనీయమన్నారు.తాను రోటరీ క్లబ్ సభ్యునిగా ఉన్నానని, మిగతా సభ్యుల సహకారంతో చెన్నారావుపేట మండలంలోని పాఠశాలల్లో రోటరీ క్లబ్ తరఫున మౌలిక వసతులకల్పనకు కృషి చేస్తానన్నారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న రోటరీ క్లబ్ వరంగల్ ప్రధాన కార్యదర్శి గంట వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో, దూర ప్రాంతం నుంచి వస్తున్న బాలికల సౌకర్యార్థం గత సంవత్సరం 1500 సైకిళ్ళను అందజేసినట్లు, వచ్చే విద్యా సంవత్సరం మరింత మంది బాలికలకు ఈ సౌకర్యాన్ని విస్తరిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల పదవ విద్యార్థులందరికి స్టడీ మెటీరియల్ అందజేశామని, దీనిని సద్వినియోగం చేసుకొని పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ర్యాంకు సాధించాలని కోరారు.10 జిపిఏ సాధించిన విద్యార్థులకు పారితోషకం అందజేస్తామని ప్రకటించారు. రోటరీ క్లబ్ వరంగల్ ఉపాధ్యక్షులు అనంతుల కుమారస్వామి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే సేవా భావం అలవర్చుకోవాలని, తోటి వారికి సహాయం చేయాలని కోరారు. రోటరీ క్లబ్ తరఫున ప్రపంచవ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు, విద్యా, వైద్య రంగాల పైన అధిక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు కూడా తగిన సహకారం అందించాలన్నారు.ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల భౌతిక రసాయన శాస్త్రం ఉపాధ్యాయుడు పిన్నింటి బాలాజీ రావు మాట్లాడుతూ వివిధ వృత్తులు, ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తూ సమయాన్ని, ధనాన్ని వెచ్చించి సమాజ సేవ చేస్తున్న రొటేరియన్ల కృషి అభినందనీయమన్నారు.కోనాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం కార్యక్రమాలు చేపడుతున్న రోటరీ క్లబ్ దాతృత్వం వెలకట్ట లేనిదన్నారు. ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు రమేష్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు మౌలిక వసతులు సమకూరుస్తే విద్యార్థులను అన్ని రంగాలలో ముందంజలో ఉంచడానికి ఉపాధ్యాయులమంతా కలిసికట్టుగా కృషి చేస్తామని తెలిపారు.టేబుల్ లు మరియు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పథకాలు అమలు తీరులో ఎలాంటి అపోహాలకు తావులేదు





**-పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి**

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద**






**వర్ధన్నపేట ప్రతినిధి ,22 జనవరి,తరంగాలు** గ్రామసభల్లో సంక్షేమ పథకాలు అమలు తీరులో ఎలాంటి అపోహలకు తావులేకుండా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.బుధవారం వర్ధన్నపేట మండలంలోని కడారి గూడెం,పర్వతగిరి మండలంలోని గోపనపల్లిలో నిర్వహించిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి,ఇందిరమ్మ ఇండ్ల నోడల్ అధికారి,జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి లతోపాటు సంబంధిత మండలాల తహసిల్దారులు విజయ సాగర్,వెంకటస్వామి పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పై ఏర్పాటు చేసిన తీర్మానాన్ని గ్రామ ప్రజల సమక్షంలో చదివి వినిపించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలు అమలు తీరులో ఎలాంటి అపోహలకు తావివ్వకుండా అర్హులైన రబ్ధిదారులకు న్యాయం జరిగేలా ఈ గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని,ఈ గ్రామ సభలో నమోదు కానీ పేర్లు ఏవైనా ఉన్నట్లయితే వాటిని మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఈ గ్రామసభలో పేర్కొన్నారు.ఈ గ్రామసభలో ఈ నాలుగు సంక్షేమ పథకాలే కాకుండా గ్రామానికి కావలసిన ఏర్పాట్లు,అదేవిధంగా ప్రజల సమస్యలు ఏదైనా ఉన్నట్లయితే వాటిని కూడా ఈ గ్రామసభ ద్వారా మరొక రిజిస్టర్ ఏర్పాటు చేసి అందులో వారి దరఖాస్తులు నమోదు చేయవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు.అనంతరం అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగేందుకు ఈ గ్రామ సభల ద్వారా గ్రామస్తుల సమక్షంలో ఏర్పాటు చేయడమైనదని ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. పర్వతగిరి మండలం గోపనపల్లి గ్రామసభలో ప్రజల అవసరాల నిమిత్తం వ్యవసాయానికి కరెంటు ఇబ్బందిగా ఉన్నందున సబ్

# మారంరాజు కృష్ణ కుమార్ భౌతికయానికి నివాళులు



**మహబూబాబాద్ బ్యూరో జనవరి 22 (తరంగాలు)** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో సీనియర్ అడ్వకేట్ కీ"శే"మారంరాజు కృష్ణ కుమార్ మృతి చెందిన విషయం తెలుసుకొని వారి స్వగృహంలో కీ"శే"మారంరాజు కృష్ణ కుమార్ భౌతిక కాయాన్ని నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ వెంకన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజు గౌడ్, నరసింహారావు, సుదర్శన్, బొల్లు రాజు కార్యకర్తలు పాల్గొన్నారు

## సమాచార హక్కు చట్టం(2005) నల్లబెల్లి మండల అధ్యక్షుడిగా కొమ్ము రాజు



**నల్లబెల్లి, 22జనవరి, తరంగాలు :** సమాచార హక్కు చట్టం 2005 నల్లబెల్లి మండల అధ్యక్షుడుగా కొమ్ము రాజు ను నియమిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్,రాష్ట్ర ఆర్గనైజర్ చిట్టబోయిన విద్యాసాగర్ ఉత్తర్వులు జారీ చేశారు.బుధవారం నర్సంపేట డివిజన్ ఉపాధ్యక్షులు రొట్టె సురేష్ చేతులమీదుగా కొమ్ము రాజు కు నియామిక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా నర్సంపేట డివిజన్ ఉపాధ్యక్షులు రొట్టె సురేష్ మాట్లాడుతూ సహచట్టం ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం పొందవచ్చు అని,ప్రభుత్వ పథకాల నిధులు వివరాలు ఖర్చుల వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమవుతుందన్నారు. అనంతరం కొమ్ము రాజు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పిస్తా నని నాపై నమ్మకంతో నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీ కి,నర్సంపేట్ డివిజన్ ఉపాధ్యక్షులు రొట్టె సురేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చోరికి పాల్పడిన దొంగ అరెస్ట్




**వరంగల్, 22జనవరి, తరంగాలు :** తాళం వేసి వున్న ఇండ్లను లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడిన దొంగను సుబేదారి పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన నిందితుడి నుండి సుమారు 50వేల రూపాయల విలువ గల ఐదు గ్రాముల బంగారు, 61గ్రాముల వెండి ఆభరణాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ అరెస్ట్ సంబందించి సుబేదారి ఇన్స్ స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి వివరాలు వెల్లడిస్తూ సూర్యాపేట జిల్లా, హుజూర్నగర్, కరక్కాయల గూడెం చెందిన సన్నిధి ఆంజనేయులు అలియాస్ అంజి (30), రోజువారీ కూలిగా పనిచేస్తూ వచ్చే ఆదాయంతో జల్సాలు చేసేవాడు. తన జల్సాలకు తన అదాయం సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇందులో భాగంగా నిందితుడు సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని చిల్డ్రన్స్ పార్క్ ప్రాంతంలో తాళం చేసి వున్న ఇంటిలో ఐదు గ్రాముల బంగారు, 61గ్రాముల వెండి ఆభరణాలు,60వేల రూపాయల నగదును చోరి చేసాడు. నిందితుడు గతంలోను పలుమార్లు చోరీలకు పాల్పడటంతో పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.బుధవారం మరోమారు చోరీ చేసేందుకు హంటర్ రోడ్డు లోని సి. ఎస్. ఆర్ గార్డెన్స్ పరిసర ప్రాంతాల్లో అనుమానస్పదంగా తిరుగుతూండగా పోలీసులు అనుమానంగా అదుపులో తీసుకొని విచారించగా నిందితుడు పాల్పడిన నేరాన్ని పోలీసుల ఎదుట అంగీకరించాడు.

# యువత చదువుతోపాటు క్రీడా రంగంలో రాణించాలి

**సామాజిక కార్యకర్త మోడెం కుమారస్వామి**

**క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థినిని సన్మానించిన గ్రామస్థులు**



**వర్ధన్నపేట,22జనవరి,తరంగాలు :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలోనూ రాణించాలని సామాజిక కార్యకర్త మోడెం కుమారస్వామి పిలుపునిచ్చారు.ఇటీవల జరిగిన పలు క్రీడా పోటీల్లో రాణించిన ఇల్లంద గ్రామానికి చెందిన జోగుల దీపికను జనజాగృతి వేదిక ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు.దీపిక జఫర్ ఘడ్ లోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో ఇంటర్మీడియట్ ఫస్టియర్ చదువుతోంది.ఇటీవల ఒడిశాలో జరిగిన జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడలో తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొని ప్రతిభ కనబరిచింది.కేసముద్రంలో జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని జట్టుగా రెండోస్థానంలో నిలిచింది.క్రీడాకారిణి దీపికతో పాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహిస్తున్న దీపిక తల్లిదండ్రులు జోగుల శారద-భాస్కర్ దంపతులను గ్రామస్థులు సత్కరించారు.భవిష్యత్తులో క్రీడల్లో రాణించేందుకు అన్నివిధాలుగా సహకరిస్తామని చురుగ్గా పాల్గొని గ్రామం పేరు జాతీయ స్థాయిలో నిలబెట్టాలని గ్రామస్థులు ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాయపురం కుమారస్వామి,మాజీ ఉపసర్పంచ్ నాంపల్లి యాకయ్య, గోపి,దూడయ్య, యాదగిరి,జోగుల ఎల్లస్వామి,రాజ్ కుమార్, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తా

-శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ 22 జనవరి,తరంగాలు**
ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఈరోజు శంభిపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

# ఖేడ్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కు పితృవియోగం

-అంత్యక్రియలో పాల్గొన్న షేట్కార్ కుటుంబ సభ్యులు



**నారాయణఖేడ్,22 జనవరి, తరంగాలు**



నారాయణఖేడ్ మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఎంపి సురేష్ శెట్కార్ కుటుంబానికి ఆప్తులు శేరికార్ నందు తండ్రి చాప్ట(కె) గ్రామానికి చెందిన శేరికార్ వైజ్యనాథ్ మరణించిన విషయం తెలుసుకున్న శెట్కార్ కుటుంబ సభ్యులు బుధవారం జరిగిన అంత్యక్రియలో పాల్గొని నివాళులు అర్పించారు.పాల్గొన్న వారిలో మాజీ సర్పంచ్ మాలదేవి,ఉమ్మడి జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్ శెట్కార్,కూతురు వర్ష, అల్లుడు పీసీసీ సభ్యులు శ్రీనివాస్,సాగర్ షేట్కార్,గ్రీష్మ షేట్కార్ లు వారితో పాటు గ్రామస్తులు ఉన్నారు.

# కేవలం ప్రచారం కోసం పత్రిక ఛానల్లో ప్రజలను అవస్థలకు గురి చేస్తున్నారు

ఈ ప్రభుత్వం యొక్క ప్రజావ్యతిరేక చర్యలను భారతీయ జనతా పార్టీ తరపున ఖండిస్తున్నాం



**కుత్బుల్లాపూర్ 22 జనవరి,తరంగాలు**
రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన సందర్భంగా గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులు తీసుకుంటామని ప్రకటించడం జరిగింది, కేవలం ప్రచారం కోసం పత్రిక ఛానల్లో ప్రజలను అవస్థలకు గురి చేస్తున్న ఈ ప్రభుత్వం యొక్క ప్రజావ్యతిరేక చర్యలను భారతీయ జనతా పార్టీ తరపున ఖండిస్తున్నాం. కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో తక్షణమే గ్రామసభలు నిర్వహించి అర్హత కలిగిన ప్రతి ఒక్కరి వద్ద దరఖాస్తులు తీసుకోవాలని ఎంపిక చేయాలని చెప్పి భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో వార్డు కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చెంది శ్రీనివాస్ ముదిరాజ్ పత్తి రఘుపతి రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా ప్రచార కార్యదర్శి సంగీత పాత్ర రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా కోఆర్డినేటర్ మాసాని రమేష్ సూరారం డివిజన్ బిజెపి ఉపాధ్యక్షులు. గణేష్ పాత్ర డివిజన్ బిజెపి ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో కలిసి సమస్యలపై పాదయాత్ర నిర్వహించిన ఎమ్మెల్యే గాంధీ





**శేరిలింగంపల్లి 22 జనవరి,తరంగాలు**
మాదాపూర్ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ కాలనీ లో గల పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం, జలమండలి విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలిసి పి ఎస్ ఈ చైర్మన్ ఆరెకపూడి గాంధీ కాలనీ లో పాదయాత్ర చేసారు. ఈ సందర్భంగా హనుమాన్ నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో మౌలిక వసతులు కలిపించినదుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని అదేవిధంగా కాలనీ లో నిత్యం డ్రైనేజి పొంగి పొర్లుతుంది అని , రోడ్ల ప్రవహిస్తుంది అని ,పెరిగిన హోటల్స్ వలన డ్రైనేజి సమస్య తీవ్రమైనది అని డ్రైనేజి సమస్యను వెంటనే పరిష్కరించాలని, సీసీ రోడ్లు వేయాలని, మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చలని, ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకు రావడం జరిగినది. ఈ సందర్భంగా పి ఎస్ ఈ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ హనుమాన్ నగర్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు బుధవారం కాలనీ లో పాదయాత్ర చేయడం జరిగినది అని , హనుమాన్ నగర్ కాలనీ లో నెలకొన్న డ్రైనేజి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని, మ్యాన్ హోల్ నుండి మ్యాన్ హోల్ వరకు పూడిక తీసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులకు పి ఎస్ ఈ చైర్మన్ గాంధీ ఆదేశించారు. అవసరమున్న చోట మ్యాన్ హోల్స్ పునరుద్ధరించాలని, అసంపూర్తిగా



మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని. త్వరలనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, యూజీడీ నిర్మాణం పనులు చేపడుతుమని డ్రైనేజి ఔట్ లెట్ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని, డ్రైనేజి సమస్య కు శాశ్వత పరిష్కారం చూపుతామని, కాలనీ లో మంచి వాతావరణం కల్పిస్తామని, ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్ని రోడ్ల ను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని, వరద నీటి నిల్వ లేకుండా చూస్తామని ,సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు , మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడలని, డ్రైనేజి ఔట్ లెట్ సమస్యను త్వరలోనే పరిష్కరించాలని అధికారులకు తెలియచేసారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

# కుటుంబ క్షేమం కోసమైన హెల్మెట్ ధరించి వాహనం నడపండి



వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**వరంగల్, 22 జనవరి, తరంగాలు :**
మీ కుటుంబం క్షేమం కోసమైన ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వాహనదారులకు సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకోని రోడ్డు రవాణా శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసి బ్కెక్ ర్యాలీకి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా హాజరై ఈ ర్యాలీలో పాల్గోన్నారు. ఈ ర్యాలీని పరిపాలన విభాగం అదనపు డిసిపి రవి పచ్చ జెండా పూపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సి వుంటుందని. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని. హెల్మెట్ ధరించడం అలవాటుగా మార్చుకోవాలని. ద్విచక్ర వాహన ప్రమాదాల్లో అధికంగా తలకు గాయాలు అయి వాహనదారుడు మరణిస్తున్నాడని. ప్రతి వాహన దారుడు క్షేమంగా వారి గమ్య స్థానాలకు చేరుకోవడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని, మీ అధారపడి జీవిస్తున్న మీ కుటుంటుంబ కోసమైన ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనం నడపడం అవసరమని తెలియజేసారు.ఈ కార్యక్రమములో జిల్లా రవాణాశాఖాధికారి పుప్పాల శ్రీనివాస్, అదనపు డిసిపి సురేష్‌కుమార్, ఎసిపిలు సత్యనారయణ,నాగయ్య, ఆర్.ఐలు స్పర్జన్ రాజ్, సతీష్,చంద్రశేకర్‌తో పాటు రోడ్డు రవాణా శాఖ ,పోలీసుశాఖ చెందిన అధికారులు సిబ్బంది పాల్గోన్నారు.

# ఈ వారం కవితల పోటీలో విజేతలు వీరే

**హైదరాబాద్, 22 జనవరి,తరంగాలు**
కణిక సాహిత్యం సామాజిక సేవ విద్యారంగ వేదిక, వ్యవస్థాపక అధ్యక్షురాలు ప్రముఖ రచయిత్రి రమదేవి కులకర్ణి, ఆధ్వర్యంలో ప్రతి వారం నిర్వహించే కవితలు పోటీలో నిర్వాహకులు, సాయి స్రవంతి జాదవ్, దేవులపల్లి రమేశ్, ఈవారం మగువా..ఓ మగువా! "మహిళా శక్తి" కవితల పోటీలో ప్రథమ స్థానంలో పి.పద్మావతి, ద్వితీయ స్థానంలో అక్కి నర్సింలు గౌడ్,తృతీయ స్థానంలో చంద్రకళ దీ కొండ,కొలచన విజయ భారతి ఈ వారం విజేతలుగా నిలిచారని రమాదేవి కులకర్ణి పేర్కొన్నారు. రమాదేవి మాట్లాడుతూ..తెలుగు సాహిత్యం తెలుగు బాషను మన తెలుగు బాషను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.మా సంస్థ నుండి, సాహిత్య పరంగా మరియు విద్యాపరంగా విద్యార్థులకు మోటివేషన్ క్లాసుల ద్వారా సేవలందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



విజయకుమారి



పద్మావతి